

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

బీజేపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు..?

- మోడీ ప్రభుత్వానికి రాజ్యాంగంపై విశ్వాసం లేదు
- సీపీఐ పార్లమెంట్ సభ్యులు పి.సంతోష్ కుమార్



వివరాలు మెయిన్‌లో...

కేసీఆర్ కుటుంబం తప్ప ఏ వర్గమూ సంతోషంగా లేదు

- బీఆర్ఎస్ ప్రభుత్వం నిజాం సర్కార్ కంటే ఎక్కువ
- ఎమ్మెల్యే ఈటల రాజేందర్
- శామిర్‌పేటలో బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం

వివరాలు 12 లో...

అభ్యర్థులు ఖరారు.. ప్రచారం ముమ్మరం

- ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దూకుడు
- బూత్ లెవల్ , ఇంటింటికి ప్రచారం, పాదయాత్రలతో బిజీ బిజీ
- ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో రాజకీయ పార్టీల అభ్యర్థులు

గ్రేటర్‌లో ఎన్నికల వేడి మొదలైంది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేలా ప్రచారాలు షురూ చేశాయి. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ రెండు విడుతల్లో ఒకటి మినహా గ్రేటర్‌లోని అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయగా.. రెండు స్థానాలు మినహా బీఆర్ఎస్ సుమారు నెల రోజుల క్రితమే అభ్యర్థులను ప్రకటించడంతో పోటాపోటీగా ప్రచారం సాగిస్తున్నారు. అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించండి అని బీఆర్ఎస్ పాదయాత్రలు చేపడుతుండగా.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల పేరిట గడపగడపకు కాంగ్రెస్ పేరుతో ఓటర్లను తమవైపు తిప్పుకునే పనిలో నిమగ్నమైంది. బూత్ లెవల్ మీటింగ్‌లు, ఆత్మీయ సమ్మేళనాలు, కులసంఘాలతో భేటీ అవుతున్నారు. తమను గెలిపిస్తే వచ్చే అయిదేండ్లలో ఏమి చేయనున్నాయో చెబుతూ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాలు చేసున్నారు.



వివరాలు 9 లో...

నోడల్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, పోలీసులు, ఎక్సైజ్, ఇన్కమ్ట్యాక్స్, జీఎస్టీ, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బందాల ద్వారా సమక్షించుకుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. సీజ్ అయినా నగదు, బంగారం, ఇతరాత్ర వస్తువులను స్వాధీనం చేసుకున్నప్పుడు సరైన పత్రలతో రికార్డ్‌లో నమోదు చేయాలని తెలిపారు. టీం లు నిబద్ధతతో కలిసి పని చేస్తూ రోజు వారి నివేదికలను అందించాలని మిగతా 6 లో

మేడ్చల్ జెండా.. వజ్రేష్ ఎజెండా



- మంత్రిపై వ్యతిరేకత.. మనసున్న నేతకే అనుకూలత
- గడపగడపకూ పాదయాత్రలో ప్రస్ఫుటం.. ప్రజల ఆదరాభిమానాలు స్పష్టం
- నియంతృత్వ పోకడను నిలువరించేందుకు ఏకమైన నాయకత్వం
- "హస్తం" హవాలో అభ్యర్థులు, నేతల సర్వత్రా ధీమా
- గెలుపు సంకేతాలతో కదంతొక్కుతున్న కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్‌కు అన్ని రకాల అనుకూల పవనాలు వీస్తున్నాయి. రాష్ట్రంలో వరుసగా పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజా వ్యతిరేకత ఉండడం, మేడ్చల్ ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డిపై అనేక ఆరోపణలు.. ఇచ్చిన హామీలు నెరవేర్చలేదనే అపవాదు వ్యక్తం కావడం ప్రతికూల ప్రభావం చూపుతున్నది. నిన్నా మొన్నటిదాకా బీఆర్ఎస్ లోనే కొనసాగిన నియోజకవర్గంలోని కీలక నేతలు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మిగతా 7 లో

ఎన్నికల్లో బూత్ కమిటీ కోఆర్డినేటర్లు, సభ్యులదే కీలక పాత్ర

- బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి
- రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎన్నికల్లో బూత్ కమిటీ కోఆర్డినేటర్లు, బూత్ కమిటీ సభ్యులదే కీలక పాత్ర అని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆదివారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జీ.ఎస్.ఆర్.గార్డెన్స్ నందు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బూత్ కమిటీ కోఆర్డినేటర్లు, బూత్ కమిటీ సభ్యులచే ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ప్రతీ ఇంటికి ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలని, క్షేత్రస్థాయిలో ప్రచారం చెయ్యాలని పిలుపు ఇచ్చారు. సంక్షేమ పథకాల లబ్దిదారులను స్వయంగా కలిసి మాట్లాడాలని అన్నారు. రానున్న రోజుల్లో బూత్ కమిటీ సభ్యులందరూ క్షేత్రస్థాయిలో ఓటర్ల దగ్గరకు వెళ్లి వారికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలను వివరించాలని వారి సాధక బాధకాలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపాలని అన్నారు. అలాగే ప్రతీ ఒక్కరు ఆప్యాయంగా ఓటర్లను పలకరించి చైతన్యపరిచి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి సుధీర్ రెడ్డి గెలుపునకై కృషి చేయాలని, 30 రోజులు బీఆర్ఎస్ పార్టీ గెలుపునకై కష్టపడితే ఐదు సంవత్సరాలు ఎల్.బి.నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని చెప్పారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో జరిగిన ప్రతీ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని ఓటర్లకు ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని, రాష్ట్రంలోనే నెంబర్ వన్ మెజారిటీ తీసుకువచ్చే విధంగా కంకణ బద్ధులై బూత్ కమిటీ మిగతా 12 లో

బీజేపీలోకి చేరికలు



నవతెలంగాణ-అంబర్‌పేట

నల్లకుంట డివిజన్‌కు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరా రు. కేంద్రమంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి కృష్ణయాదవ్ సమక్షంలో నగ ర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆధ్వ ర్యంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ నాయుడు, సునీల్, సోమ్, అశ్విన్, భాస్కర్ యాదవ్, సుమారుగా 60 మంది చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, నల్లకుంట కార్పొరేటర్ అమృత, బీజేపీ అంబర్‌పేట కన్వీనర్ శ్యామ్‌రాజ్ , బీజేపీ నాయకులు ప్రశాంత్ జోషి తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పది



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పదని కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రి ప్రొఫెసర్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ అన్నారు. ఆదివారం కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్‌ముంబై, రాబిన్‌హుడ్ ఆర్మీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో "గివ్ ది గిఫ్ట్ ఆఫ్ లైఫ్" పేరుతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున యువత రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చున్నారు. ప్రాణా పాయ స్థితి లో ఉన్నా వారికి రక్తం ఎంతో అవసరమన్నారు. అందుకు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి రక్త దానం చేయవచ్చున్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారందరికీ ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శంకర్ అభినందనలు తెలియజేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పండ్లు, సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ఆనందా చారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, నిర్వాహకులు ముద్ది టి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితో వంధ్యత్వానికి చరమగీతం పాడండి

ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్ డాక్టర్ దుర్గాజీరావు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆరోగ్యకరమైన జీవనశైలితో వంధ్యత్వానికి చరమగీతం పాడవచ్చని ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జీ రావు తెలిపారు. బంజారాహిల్స్ లోని ఒయా సిస్ ఫెర్టిలిటీలో ఐవీఎఫ్ చికిత్స ద్వారా జన్మిం చిన శిశువుల తల్లిదండ్రులతో ఆదివారం వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డను కనడం అనేది జీవితంలో లభించే గొప్ప దీవెనలలో ఒకటన్నారు. కానీ జీవనశైలిలో మార్పులు, మాతృత్వాన్ని ఆలస్యం చేయడం, వ్యాయా మం లేకపోవడం, జంక్ ఫుడ్ లు తినడం, పర్యావరణ కారణాలతో భారతదేశంలో వంధ్యత్వం క్రమంగా పెరుగుతోందని తెలిపారు. వంధ్యత్వం అనేది కూడా ఇతర ఆరోగ్య సమస్యల వలే ఉంటుందన్నారు. భయాలను పక్కన పెట్టి సంతానోత్పత్తి నిపుణుడితో చర్చించాలన్నారు. అధునాతన సాంకేతికతతో బిడ్డను కనాలనే తమ కలను సాకారం చేసుకోవచ్చని తెలిపారు. అగ్రశ్రేణి సంతానోత్పత్తి నిపుణులు, అత్యుత్తమ పిండ శాస్త్రవేత్తల సపోర్ట్ తో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నామన్నారు. క్యాన్సర్‌తో బాధప`డుతున్న వ్యక్తులు క్యాన్సర్ చికిత్సలు చేయించుకునే ముందు సంతానోత్పత్తిని కాపాడు కోవాలని తెలిపారు. కేంద్రం ఇటీవలే ఎన్ఏబీహెచ్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్) కోసం రీ అక్రిడిటేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ (బంజారాహిల్స్) కన్సల్టెంట్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రాచీ ఎస్ కులకర్ణి మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఐయూఐ, ఐవీఎఫ్, ఐసీఎస్ఐ, సంతానోత్పత్తి సంరక్షణ, దాతల చికిత్సలు మొదలైన అనేక రకాల సంతానోత్పత్తి చికిత్సలను అందిస్తున్నామన్నారు. ఒక సంవత్సరం తర్వాత కూడా గర్భం దాల్చకపోతే సంతానోత్పత్తి నిపుణుడిని సంప్రదించడం చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ (బంజారాహిల్స్) ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ అఖిల అయ్యగారి మాట్లాడుతూ ఈ పిల్లల నందరినీ ఇక్కడ చూడటం చాలా ఆనందంగా ఉందన్నారు. సరైన సమయంలో సరైన అడుగు వేసిన తల్లిదండ్రులందరికీ నా హృదయపూర్వక అభినందనలన్నారు. పీసీఓఎస్ ఎండోమెట్రియోసిస్, పునరావృత గర్భస్రావాలు, ఐవీఎఫ్ వైఫల్యాలు, ఫైబ్రాయిడ్‌లు మొదలైన వాటితో మాతృత్వాన్ని సాధించడానికి అధునాతన చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ కన్సల్టెంట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఐశ్వరీ దుర్గే మాట్లాడుతూ దంపతుల వయస్సు, ఆరోగ్య పరిస్థితి, బరువు, అనేక ఇతర అంశాల ఆధారంగా సంతానోత్పత్తి చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. అధునాతన టెక్నాలజీ ద్వారా సంతానోత్పత్తి చికిత్సలు విజయవంతం అవుతున్నాయని పేర్కొన్నారు. సంతానోత్పత్తి చికిత్సను ఎప్పుడూ వాయిదా వేయకూడదన్నారు. ఎందుకంటే, ఇది ఫలితాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుటుంబాలు తమ బిడ్డలతో పాల్గొన్నాయి.

'కాంగ్రెస్ టిక్కెట్లను అమ్ముకుంటున్నారు'



● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట

కోట్లాది రూపాయలకు ప్యారా చూట్ నేతలకు కాంగ్రెస్ టిక్కెట్లను అమ్ముకు న్నాడంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. ఆది వారం శంకర నగర్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లేదని, కేవలం డబ్బున్న నాయకులకు మాత్రమే అగ్రవర్ణాలకు మాత్రమే ఇస్తున్నట్లు తెలిపారు. బీసీల టికెట్లు విహెచ్ హనుమంతరావు బీసీ అయి ఉండి బీసీలను అనుగదొక్కి వారి సీట్లను అమ్ముకుంటున్నారని విమర్శించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఇండిపెండెంట్ అభ్యర్థిగా భారీలోకి దిగుతానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓటర్లు భయభ్రాంతులకు గురి కాకుండా అవగాహన

సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - ముషీరాబాద్

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ఓటర్లు ఎవరు కూడా భయభ్రాంతులకు గురి కాకుండా అవగాహన కల్పించేందుకు, వంద శాతం పోలింగ్ జరగాలని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ సిఐ జహంగీర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, అదనపు డీసీపీ ఆనంద్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, గాంధీనగర్ ఏసీపీ రవి కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భోలక్‌పూర్ లోని రంగా నగర్, మండి గల్లీ కట్ని కాంట, గుల్షన్ నగర్, పద్మశాలి కాలనీ తదితర బస్తీల్లో రూట్ మార్చ్ ను నిర్వహించారు. 100 శాతం ఎన్నికలు జరగాలని, ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, ఓటర్లు భయభ్రాంతులకు, ప్రేరణలకు గురికాకుండా ఉండేందుకే ఈ రూట్ మార్చ్ ను నిర్వహించినట్లు డిసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సిఐ రవి , ఎస్ ఐ లు ప్రేమ్, ప్రసాద్ రెడ్డి, స్వప్న, సిఆర్పీఎఫ్ దళాలు, పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీకి పాదయాత్రలో ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ హనుమాన్ దేవాలయం నుండి కొత్త బజార్, మజీద్ గల్లి, సింగాడి కుంట, రోటరీ కాలనీ, ముగ్గుబస్తీ, మల్లయ్య హోటల్ చౌరస్తా, ఉన్ని కోట, చిత్రాల్ నగర్, తదితర బస్తీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని, అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి గడపగడపకు చేరుతున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గెలుపొందడం ఖాయమన్నారు. ముషీరాబాద్‌లో అత్యధిక మెజారిటీతో గెలిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, మచ్చకృతి ప్రభాకర్ కార్యదర్శి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'కామినేని' ఆధ్వర్యంలో స్ట్రోక్‌పై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ స్ట్రోక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామినేని హాస్పిటల్స్, ఎల్బీ నగర్, చిత్ర లేఅవుట్ వారి సహకారంతో స్ట్రోక్ నివారణ, నిర్వహణపై జ్ఞానోదయమైన అవగాహనా చర్చను నిర్వహించింది. 200 మంది వ్యక్తులు హాజరైన ఈ ఈవెంట్, స్ట్రోక్ నివారణ, ఎవరైనా ప్రభావితమైతే తీసుకోవాల్సిన క్షిప్తమైన చర్యల గురించి విలువైన అంతర్దృష్టులతో సమాజాన్ని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కామినేని హాస్పిటల్ న్యూరాలజీ విభాగంలో ప్రముఖ కన్సల్టెంట్ డాక్టర్ నవీన్‌కుమార్ పక్షవాతం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన నివారణ వ్యూహాలు, అవసరమైన చర్యలతో సహా స్ట్రోక్ కీలకమైన అంశాలను ప్రస్తావించారు. అతని నైపుణ్యం, మార్గదర్శకత్వం హాజరైన వారికి విషయంపై లోతైన అవగాహనను అందించింది. వారి ఆరోగ్యం గురించి సమాచారంతో నిర్ణయాలు తీసుకునేలా వారిని శక్తివంతం చేసింది. హాజరైన వారందరికీ డాక్టర్ నవీన్‌కుమార్ ఉదారంగా ఉచిత సంప్రదింపులు అందించడం ఈవెంట్ ముఖ్యాంశాల్లో ఒకటి.

ఈ వ్యక్తిగత స్పర్శ కమ్యూనిటీ శ్రేయస్సు కోసం కామినేని హాస్పిటల్స్ నిబద్ధతను ఉదహరిస్తుంది. ప్రతి ఒక్కరికీ నిపుణుల మార్గదర్శకత్వం, మద్దతు అందుబాటులోఉండేలా చూస్తుంది. మరింత సమాచారం కోసం, అపాయింట్‌మెంట్ షెడ్యూల్‌కోసం కామినేని హాస్పిటల్స్‌ని 70362 70362లో సంప్రదించాల్సి ఉంటుంది.

3వ రోజు ఎస్ఎఫ్ఏ చాంపియన్ షిప్ పోటీలు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హైదరాబాద్ నగరంలో ఎస్ఎఫ్ఏ ఛాంపియన్ షిప్ పోటీలు 3వ రోజు గచ్చిబౌలి స్టేడియంలో ఉత్కంఠ భరిత యాక్షన్‌తో హోరెత్తిందని ఎస్ఎఫ్ఏ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది.నగరంలోని యువ అథ్లెట్లు ఫుట్‌బాల్ (యు-10,యు-12బాలికలు,యు-10 నుంచి యు-14అబ్బాయిలు), బాస్కెట్‌బాల్ (యు-14, యు-16 బాలురు)లో పోటీ పడ్డారు. ఈ స్టేడియంలో యు-10, యు-12 విభాగంలో ఫుట్‌బాల్‌మ్యాచ్‌లు,యు-14,యు-16 బాలుర కోసం బాస్కెట్‌బాల్ మ్యాచ్‌లు జరి గాయి. యు-10 నుండి యు-18 అబ్బాయిలు, యు-12 నుండి యు-16 బాలికలు భీకరమైన మ్యాచ్‌లలో పాల్గొనడంతో ఎల్బీ స్టేడియంలో టెన్నిస్ ఔత్సాహికులతో కళకళలాడింది. అండర్-12 విభాగంలో తెలం గాణలో నంబర్ వన్ ర్యాంక్, ఆల్ ఇండియా నంబర్ 12 ర్యాంక్ కలిగిన టెన్నిస్ ఛాంపియన్ జోహ ఖురేషి కోర్టులను నిశ్శబ్ద యోధుడిలా శాసిస్తున్నారు. ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ ఎస్ఎఫ్ఏ ఛాంపియన్ షిప్ హైదరాబాద్ లో మరిన్ని ఉత్సాహపూరితమైన మ్యాచ్‌ల కోసం వేచి ఉండండి.తాజా అప్‌డేట్‌లు, లైవ్ స్కోర్‌లు, ప్రత్యేకమైన కంటెంట్ కోసం www.sfaplay.comని సందర్శించండి.

మారేడ్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

మారేడపల్లి పోలీసులు ఆదివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్‌ని నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎన్నికల సందర్భంగా ఈ మార్చ్ నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం డీసీపీ ఆధ్వర్యంలో మారేడపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బందితోపాటు పలు ప్రాంతాల ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

పాదయాత్రలో దూసుకుపోతున్న లాస్య నందిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బిఆర్ఎస్ లాస్య నందిత ఆదివారం రెజిమెంటల్ బజార్‌లో విశృత పాదయాత్ర నిర్వహించారు. చిన్న యాదవ్ మాజీ కార్పొరేటర్ ఆకుల రూప అజయ్ కుమార్ తదితరులతో కలిసి ఇంటింటికి పాదయాత్ర చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేయాలనే నందిత కోరారు. కాగా 150 డివిజన్‌లో రెండో రోజు పాదయాత్ర కావడంతో విశేషంగా ఆమెకు స్పందన లభించింది. నాయకులు కూడా భారీ సంఖ్యలో పాల్గొని స్థానికులను కలిసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

హస్తంతోనే ఆరు గ్యారంటీలు సాధ్యం

- కార్పొరేటర్ విజయ రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోనీ స్థానిక కార్పొ రేటర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నియోజక వర్గ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాజ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారంలోకి వచ్చిక గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు ఎన్ని రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం వచ్చిన అప్లికేషన్లు ఎన్ని ప్రజలకు మంజూరు చేశారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం (10 పది సంవత్సరాలలో)ఇచ్చిన హామీలు అన్నింటికీ సమాధానం చెప్పా లని ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొక సారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి తగిన బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలో నే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. గౌరవ పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీల కరపత్రంలోనీ విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పద్మారావును ఓడిస్తాం..

- కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్



నవ తెలంగాణ ఓయూ

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడానికి సిద్ధమయ్యారని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ అన్నారు. సీతాఫల్‌మండి డివిజన్‌లో ఆదం సంతోష్ పాదయాత్ర ను చేపట్టారు. సీతాఫల్‌మండి అంబేడ్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర తీఆర్‌టీ క్వాటర్స్, బస్తీ ఇందిరానగర్ కాలనీ వరకు కొనసాగింది. ఆదం సంతోష్ ఇంటింటికి వెళ్లి ప్రజలను పలుకరిస్తుంటే ఈసారి స్థానికుడైన ఆదం సంతోష్ ను గెలిపించి తీరుతామని స్థానికులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ. సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ పాలనను చూసి విసుగెత్తారని, కాంగ్రెస్ వస్తేనే పేదలకు అండగా ఉంటుందని ప్రజలు మనస్ఫూర్తిగా చెప్తున్నారన్నారు. ఈ సారి ఎమ్మెల్యే పద్మారావును ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఈ పదేళ్లుగా ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టు కోలేదని మండిపడ్డారు. బస్తీ పోరు కార్యక్రమం చేపట్టినప్పుడు నియోజకవర్గం లో ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. పేద ప్రజల డబుల్ బెడ్రూం ఇండ్లు కలగానే మిగిలాయని, అడ్డగుట్టలో 50 పడకల ఆసుపత్రి ఏమైందని ప్రశ్నించారు. మనికేశ్వర్ నగర్‌లో ఆసుపత్రి నిర్మాణం కోసం స్థానికులు 120 రోజులు రిలే దీక్షలు చేశారని, నీ కంటికి పేద ప్రజలు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. పద్మారావును గద్దె దించే వరకు నిద్రపోమని ప్రజలు శపథం చేస్తున్నారని న్నారు. స్థానికుడైన తనకు ఎమ్మెల్యే గా గెలిపించి సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేపురి, కృష్ణ కుమార్ గౌడ్, షకీల్ ఖాన్, వహీడుద్దిన్, విద్యా వివేక్, రాజేశ్వర్, సందీప్ రాజ్, పాల్గొన్నారు.

బుజ్జగిస్తున్న వెన్నెల.... డిమాండ్ చేస్తున్న ఆశవాదులు

- టికెట్ వచ్చిన ఇంకా ప్రచారం మొదలుపెట్టని కాంగ్రెస్ అభ్యర్థి

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించిన ఇప్పటివరకు ఆమె నియోజకవర్గంలో అడుగు పెట్టలేదు. పార్టీ అధినాయకులే తమ నివాసానికి వెళ్లి గద్దర్ కుటుంబాన్ని ఒకరికి టికెట్ ఇస్తున్నాము పోటీలో ఉండాలని చెప్పడంతో వెన్నెల అంగీకరించింది. కానీ నియోజకవర్గంలో టికెట్ ఆశించిన సీనియర్ నాయకులు మాత్రం ఇప్పటికీ ఆమెకు సహకరించటం లేదన్న సమాచారం. ఆమె తమకు అందరూ మద్దతు ఉంటుందని చెప్పుకోస్తున్నప్పటికీ ఆమె ఆదివారం ఆశావాజలను బుజ్జగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అల్వాల్ మాజీ చైర్మన్ జీవకన్ కంటోన్మెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నరసింహం, మరో సీనియర్ నాయకుడు దేవేందర్, పీసీసీ నాయకుడు పిడిమర్తి రవి పలువురు శీనన్న నాయకులు టికెట్ ఆశించారు. అందరూ తమకే వస్తుందని అనుకున్న ప్పటికీ చివరి క్షణంలో రెండవ జాబితాలో గద్దర్ కుమార్ వెన్నెలకు కేటాయించడంతో నాయకులంతా ఒకసారి అవాక్కయిపోయారు. మరి కొందరు నాయకులు మాత్రం స్పెషల్ మీ కాంగ్రెస్ పార్టీలో ఉండే తెలియదని ఇన్నేళ్లుగా పార్టీలో పని చేస్తే మాకు ఇచ్చింది ఏంటి మా సీనియార్టీ కి గుర్తించలేదని బీఎస్పీ, బీజేపీ జనసేన పార్టీలపై మొగ్గు చూపిస్తున్నారు. మరికొందరైతే రెబల్స్‌గా పోటీ చేయాలని ప్రయత్నాలు కూడా చేస్తున్నట్టు సమాచారం. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన గణేష్ మట్టుకు తన పైనేమిటో ఎవరికి తెలియకుండా సీక్రెట్ గా ఉంటున్నారు. ఎమైనప్పటికీ వెన్నెలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినా ఆశించిన నాయకులు సహకరించకపోతే పార్టీ టికెట్ ఇచ్చిన శూన్యమే అవుతుందని కొందరు పరిశీలకులు చెబుతున్నారు.

సికింద్రాబాద్ అసెంబ్లీలో అభివృద్ధి శూన్యం

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ అసెంబ్లీలో అభివృద్ధి శూన్యమని బిజెపి నాయకులు ఎద్దెవా చేశారు. ఆదివారం ఓల్డ్ లాలపెట్‌లో డివిజన్ అధ్యక్షుడు రామువర్మ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో తెలంగాణకు చేసిన అభివృద్ధి పైన ఇంటింటికి వెళ్లి కరపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, గణేష్ ముదిరాజ్, పోచయ్య యాదవ్, వీరన్న, ప్రకాష్ గౌడ్, శివారెడ్డి, భిక్షపతి యాదవ్, మోహన్, శ్రీనివాస్ చారి,అనిత, రామకృష్ణ, కృష్ణమూర్తి, రాజుజైన్, ఆయప్ప రెడ్డి,దేవా, గోవర్ధన్, అజయ్, శ్రీకాంత్, ఆంజనేయులు, పాల్గొన్నారు.



కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశాన్ని జూబ్లీహిల్స్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు కె.ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన వారి క్యాంప్ కార్యాల యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిల్ కుమార్ యాదవ్ (డిసిపి అధ్యక్షులు, సికింద్రాబాద్) హాజరైయ్యారు .ఈ కారక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ఏవిధంగా గెలిపించాలని చర్చించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేయాలని కె.ఉపేందర్‌రెడ్డి సీనియర్ నాయకులకి, కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఓటరుకి కాంగ్రెస్ 6 పథకాలను వివరించి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్ధించాలని ముఖ్య నాయకులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్య క్రమానికి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భవాని శంకర్ పాల్గొని మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అజారుద్దీన్ కుమారుడు అసద్, మోసిన్ కంటొస్టెంట్ కార్పొరేటర్ ఎర్రగడ్డ, పవన్, మనోజ్ ఇంకా అనేకమంది నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

టీటీడీ లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడిగా రవి ప్రసాద్

- ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులు..



నవతెలంగాణ - బంజారాహిల్స్

ధర్మపరిరక్షణకు, వేద సంప్రదా యాలు కాపాడేందుకు, ప్రాచీన విలు వలను కాపాడుకునేందుకు టీటీడీ పాలకమండలి కట్టుబడి పని చేస్తుందని టీటీడీ బోర్డు చైర్మన్ బి.కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ టీటీడీ లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడిగా ఎలిశాల రవి ప్రసాద్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు.. ప్రధాన నగరాల్లో ఉన్న ఆలయాలకు లోకల్ అడ్వయిజరీ కమిటీ లను వేసి ఆలయాలను అభివృద్ధిపథంలో నడిపించేలా కృషి చేస్తున్నామన్నారు. గడిచిన నాలుగేళ్ళలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా సుమారు 2500లకు పైగా ఆలయాలను నిర్మించడంతో పాటు కొన్నింటిని పునర్నిర్మించామన్నారు. వేద సంస్కృతిని కాపడటంతో పాటు వేద విద్యార్థుల ఆర్థిక స్థితిగతులు బాగుపడేలే ఎప్పటికప్పుడు టీటీడీ అనుబంధ విశ్వ విద్యాల యాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకొచ్చేందుకు టీటీడీ ఆధ్వర్యంలోని హిందూ ధర్మప్రచార పరిషత్ ద్వారా నిత్యం ఎన్నో కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని రానున్న రోజుల్లో వాటిని మరింతగా పెంచుతామ న్నారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ మాట్లాడుతూ ఈ పదవి సనాతన ధర్మమన్ని కాపాడే బాధ్యత రెండేళ్ల పాటు ఈ పదవీ బాధ్యతలు కొనసాగుతాయని జూబ్లీహిల్స్‌తో పాటు కరీంనగర్ ఆలయాల బాధ్యత ఉంటాయన్నారు.త్వరలోనే అధ్యక్షుడి తర్వాత పూర్తి స్థాయి కమిటీని నియమిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడు రవి ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు గడ్డం సీతా రంజిత్రెడ్డి,నాగ సత్యం, సుబ్బరాజు, హిమాయత్‌నగర్ టీటీడీ ఎల్ఏసీ ప్రెసిడెంట్ ప్రసాద్, ఐఏఎస్ అధికారులు అమయ్‌కుమార్, హరీష్, నాయక్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

చేరికలతో పాటు మద్దతు అవసరం : మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్



నవ తెలంగాణ - బంజారా హిల్స్

చేరికలే కీలకం మద్దతు మరింత బలమాని ఆదివారం జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్ నగర్‌లోని జూబ్లీహిల్స్ డివిజన్ బూత్ కమిటీ సమావేశం లో బీటిఆర్‌య, డ్రైవర్ యూనియన్ వారు సుమారు 100 మంది పైగా బిఆర్ఎస్‌లో మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో చేరిన సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ గెలుపునకు మద్దతు ఇవ్వాలని స్థానిక కార్పొరేటర్ వెంకటేష్ పాల్గొని మాట్లాడుతు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మామిడి నర్సింగ్ రావు,జూబ్లీహిల్స్ డివిజన్ బూత్ కమిటీ ఇంచార్జి సూరి,దయ్యాల దాస్,ఘని,నాయకులు, లీడర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు. సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఇంటింటి ప్రచారం పాదయాత్ర కార్యక్రమంలో టిఆర్ఎస్ మేనిఫెస్టోని వివరిస్తూ ప్రజలకు తెలిపారు.

చిన్నారుల గుండె భవిష్యత్తుకు అండ..

నవతెలంగాణ-బంజారాహిల్స్

నిరుపేద చిన్నారుల గుండె శస్ర చికిత్స అవసం˘మైన సహాయార్ధం ఏటా వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా నిర్వహించే హార్ట్ హార్ట్,వాకథాన్ను ఆదివారం బంజారాహిల్స్ కేబీఆర్ పార్క్ వద్ద అమీర్పేట్ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకూ అవగాహన కల్పిస్తూ కృష్ణకాంత్ పార్క్ వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆఫ్ కృష్ణకాంత్ పార్క్ వారితో కలసి సం యుక్తంగా ఈ వాకథాన్ నిర్వహించారు. ప్రతి ఏటా 29 అక్టోబర్‌ను ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ స్ట్రోక్ డేగా నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలలో స్ట్రోక్ అనగా గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్ లాంటి వాటిపై అవగాహన కలిపించేం దుకు పలు కార్యక్రమాలు నిర్వహించడం ద్వా రా వైద్యులు, హాస్పిటల్స్, ప్రభుత్వాలు కృషి చేస్తాయి. ఈ వాకథాన్‌లో పాల్గొని 10 వేల అడుగులు కాని, 10 కిలోమీటర్స్ సైక్లింగ్ గాని లేదా 400 కాలరీలు శక్తిని వ్యాయామం ద్వారా తగ్గించిన ప్రతి ఒక్కరి పేరు మీద రూ.100లు ఆస్టర్ వాలంటీర్స్ సంస్థ ఆస్టర్‌డియం ఫౌండేషన్‌కు జమ చేస్తుంది. జమ అయిన మొత్తాన్ని



50 మంది పేద చిన్నారుల గుండె శస్త్ర చికిత్సలను ఉచితంగా చేయడానికి అందజేస్తారు. ఆస్టర్ వాలంటీర్స్ ప్రతినిధి ఆస్టర్‌డియం హెల్త్ కేర్ పెంచల రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వాలంటీర్స్‌లో ఈవాకథాన్ నిర్వహిస్తారని తెలిపారు. చికిత్స అవసరమైన పేద చిన్నారులు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట వారిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఆఫ్ కృష్ణకాంత్ పార్క్ సభ్యులు శ్రీకెయన్ వి ప్రసాద్, జయవంత్, డి.వెంకటేశ్వరరావు, బాలా ప్రకాష్ లు జిహెచ్‌ఎంసికి చెందిన ఎహెచ్‌ఎంఒ రవి, వారి సిబ్బందితో పాటూ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన పెంచలరెడ్డి, ఆస్టర్ వాలంటీర్స్ కోఆర్డినేటర్ - సత్తిబాబు, అజిత్ రెడ్డి, విజయ కుమార్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

- డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్
- మెట్టుగూడ డివిజన్‌లో పజ్జన్నకు ఘన స్వాగతం.. ఆకట్టుకున్న కళాకారులు

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో మెట్టుగూడలో ఆదివారం ఎన్నికల ప్రచారంతో డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ఆది వారం విస్తృతంగా పర్యటిం చారు. పద్మారావు గౌడ్‌కు మెట్టుగూడ స్థానికులు బ్రహ్మరథం పట్టారు. స్థానిక కార్పొరేటర్ రాసురి సునీత రమేష్‌తో కలిసి మెట్టుగూడలోని స్కై లాబ్ కూడలి నుంచి పాదయాత్రను ప్రారంభిం చిన పద్మారావు గౌడ్ ఓల్డ్ మెట్టుగూడ, పోచమ్మ టెంపుల్, అయ్యప్ప టెంపుల్, ఆలుగడ్డ బావి, గోవింద పురం ప్రాంతాల్లో ప్రతీ గల్లీలోని అన్ని ఇండ్లను సంద˘ర్శిస్తూ ఓటర్లను కలుస్తూ ముం దుకు సాగారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరుతూ ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యతో



నేతలు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఆయనను అనుసరించగా, మెట్టుగూడ కార్పొరేటర్ సునీతతో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , కార్పొరేటర్లు సామలహేమ, కంది్శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, బీఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, నేతలు కంది నారాయణ, కరాటే రాజు, లింగాని శ్రీనివాస్, కృష్ణ, మెట్టుగూడ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో 60 సంవత్సరాల్లో చేపట్టని పనులను తమ హయంలో పూర్తి చేశామని తెలిపారు. అధినతన హంగుల కళ్యాణ మండపాలు మొ దలుకొని ఆసుపత్రుల నిర్మాణం, బ్రిడ్జిల నిర్మాణం, రిజర్వాయర్ల నిర్మాణం వంటి ఎన్ని ప్రాజెక్టులను చేపట్టామని తెలిపారు. ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగిన తమ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-బేగంపేట్



సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ ఆధ్వ ర్యంలో అమీర్పేట్ అమీర్‌పేట్ సత్యం థియే టర్ నుండి బేగంపేట్ మీదుగా విజయభేరి భారీ బైక్ ర్యాలీ ఘనంగా సాగింది. బేగంపేట్ చౌరస్తాలోని ప్రకాష్ నగర్ వద్ద భారీగా వివిధ పార్టీల నాయ కులు కాంగ్రెస్ పార్టీలో డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతోనే ప్రజలు భారీగా పార్టీలో చేరుతున్నారని ప్రకటించారు. అధికార పార్టీ నాయకుల అవినీతి తారాస్థాయికి చేరిందని ఆరోపించారు.

150 డివిజన్‌లో ఇంటింటి ప్రచారం

పర్యటించిన కార్పొరేటర్ దీపిక

నవతెలంగాణ-కంటోన్మెంట్

150 డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ఆదివారం బీజేపీ ఆశావాది శివాజీ మద్దూరితో కలిసి రెజిమెంటల్ బజార్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. రెజిమెంటల్ బజార్‌లోని ఓటర్లను కలిశారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలతి, ప్రధాన కార్యదర్శి మాధవి, ఓబిసి జిల్లా ప్రతినిధి అంజన్ కుమార్, జిల్లా ఎస్‌సి మోర్చా వీరయ్య, సత్యనారాయణ, డివిజన్ జీఎస్ సుభాష్, నరేందర్, నాని,సురేష్, పాల్గొన్నారు.

సర్వే సత్యనారాయణ కలిసిన వెన్నెల

నవతెలంగాణ కంటోన్మెంట్

కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల మాజీ కేంద్రమంత్రిని కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ కూడా టికెట్ ఆశించిన వారిలో ఒకరు ఉండటం గమనార్హం. టికెట్ ఆశించిన పలువురు సీనియర్లు తమకు మద్దతు ఇవ్వకపోవడంతో ఆమె బుజ్జగింపుల కార్యక్రమం మద్దతు కోరే కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగానే తొలుత మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ కలిశారు. ఇతర ఆశావాదులను కూడా కలవనున్నట్లు తెలిపారు.

నందమూరి నగర్‌లో బీజేపీ పాదయాత్ర

విజయ్‌కుమార్ మల్లికార్జున్‌తో కలిసి పాదయాత్ర



నవ తెలంగాణ కంటోన్మెంట్

బీజేపీ సీనియర్ నాయకుడు భానుక మల్లికార్జున ఆధ్వర్యంలో ఆది వారం బిజెపి ఆశావాది తులసి రామ్ విజయ్ కుమార్ నంద మూరి నగర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. పాదయాత్ర నిర్వహించి స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కంటోన్మెంట్‌లో తెలంగాణ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అంతా బీజేపీ కేంద్ర ప్రభుత్వం ద్వారా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఇంకా అభివృద్ధి జరగాలంటే బిజెపికే ఓటేసి గెలిపించాలని స్థానికులను కోరారు. డబల్ బెడ్ రూమ్, దళిత బంధు ఇస్తున్నామని చెప్పుకుంటూ వచ్చినా కంటోన్మెంట్‌లో ఎంతమందికి ఇచ్చారని మల్లికార్జున తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ కార్యకర్తలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ దళిత బంధువులు ఇచ్చారని తీవ్రంగా విమర్శించారు. ఈ ఎన్నికలలో బిజెపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపిస్తే రానున్న రోజుల్లో కంటోన్మెంట్ ప్రగతి పథంలోకి తీసుకుపోతామని తెలిపారు.

సంతోష్ ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-ఓయూ



తార్నాక డివిజన్ లాలపేటలో లోగోస్ గొస్పెల్ చర్చిలో కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన క్రిస్టియన్లను కలిసి స్థానికుడైన తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో మైనారిటీలకు పెద్ద పీట వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో అధికార దుర్వినియోగం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సనత్‌నగర్ నియోజకవర్గంలో మార్పు తథ్యమని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని బైక్ ర్యాలీతో స్పష్టమైందని ప్రకటించారు. అమీర్పేట్ డివిజన్‌లోని ధరంకరం రోడ్డు నుండి కోట నీలిమకాంగ్రెస్ పార్టీ విజయభేరి భారీ బైక్ ర్యాలీ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. సత్యం థియేటర్ చౌరస్తాలో భారీగా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నిలిమ మాట్లాడుతూ ప్రజలు మార్పును కోరుకుంటున్నారనే విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులు ఓటమి భయంతో అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

సంక్షేమం అంటేనే బీఆర్‌ఎస్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సంక్షేమం అంటేనే బీఆర్‌ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఆదివారం సూరారం డివిజన్ జై భీం నగర్‌కు చెందిన 50 మంది యువకులు ఎమ్మెల్యే నివాసం వద్ద ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధిలో యువకులు, మహిళలు భాగస్వాములు కావాలన్నారు. పార్టీలో చేరిన వారు నర్సింహా, సతీష్, రమణ, కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎహ్ రాజశేఖర్, బాలకృష్ణ, పవన్ కుమార్, సుబ్బా రావు, రత్నం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది



- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలల్లో ఆదరణ పెరుగుతోంది అని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హిల్‌టాక్ కాలనీలో రామజనేయ, జేఎల్‌ఎస్ నగర్, న్యూ వెంకటేశ్వర నగర్ ఏరియాలలో ప్రచారంలో భాగంగా హిల్‌టాప్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మ్యానిఫెస్టోలో ఆరు పథకాలను ప్రజలకు వివరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, రామ్ చందర్, కన్నె మల్ల నాగరాజు, కొలుమల లక్ష్మణరావు, ఫరీద్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, సంతోష్ రాందాస్, సిరిగిరి రాజు, సుమలత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచాం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తొమ్మిది సంవత్సరాలలో బేగంపేట డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. బేగంపేట డివిజన్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ బూత్ కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి కూకట్‌పల్లిలో ఏనాడు కనబడలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వర్షాలు పడితే బేగంపేట మునిగిపోయేదని, నీళ్ల లేక ఇబ్బందులు పడేవారని కనీసం చనిపోయినప్పుడు దహన సంస్కారాలు చేసుకోవడానికి స్మశాన వాటిక కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడేవరన్నారు. అలాంటి బేగంపేట డివిజన్‌ను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాలలో బేగంపేట డివిజన్‌ను 80 శాతం పనులు పూర్తి చేసి ఇండ్లను మునిగిపోకుండా కాపాడే ప్రయత్నం చేశామని తెలిపారు. అన్ని విధాలుగా బేగంపేట డివిజన్ అభివృద్ధి చేసిన తనకు బీఆర్‌ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల అభివృద్ధి కోసం కృషి చేస్తా : కూన శ్రీశైలం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పద్మనగర్ పేస్ - 2 లో జరిగిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వర్ణకారుల అభివృద్ధి కొరకు తాను కృషి చేస్తానని.. బీజేపీకి మద్దతు ఇచ్చి.. తనను ఆశీర్వదించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విశ్వకర్మల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు రాజేశ్వర్ చారి, స్వర్ణకార సంఘం నాయకులు రామాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

- ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడాలి
- ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి
- ఆస్పత్రి ద్వారా ఎంత సేవ చేస్తున్నానో ప్రజలకు తెలుసు
- మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మన పార్టీకి బలమని గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోవాలని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఈస్ట్ ఆనందబాగ్‌లో కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. బీఆర్‌ఎస్ చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జై కేసీఆర్ నినాదాలతో హెూరెత్తించారు. అరుంధతీ ఆస్పత్రి ద్వారా ఎంతోమంది పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని, దానిని కూడా తప్పుగా మాట్లాడుతున్నారని, మేము చేస్తున్న సేవల గురించి పాత్రికేయ మిత్రులకు కూడా తెలుసునని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాలని, ప్రజలకు వివరించాలని సూచించారు. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఎవరికైనా మనస్పర్థలు ఉంటే వాటిని చర్చల ద్వారా తొలగించుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలని, ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. అందరం సమిష్టిగా పనిచేసి మల్కాజిగిరి గడ్డపైన గులాబీ జెండా ఎగురవేద్దామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జ్ జితేందర్ రెడ్డి, మురుగేష్, జగదీష్ గౌడ్ , వెంకన్న నర్సింగరావు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బీజేపీ చెందిన పలువురు నాయకులు, వారి అనుచరులు సుమారు 20 మంది ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధ్వర్యంలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కాగా వారికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కృష్ణారావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై స్వచ్ఛందంగా వచ్చి బీఆర్‌ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామని పార్టీలో చేరిన వారు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి కేవలం 9 ఏండ్లలో చేసి చూపించిన ఎమ్మెల్యే కృష్ణారావు తోడుగా నిలబడేందుకు బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నేతృత్వంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకుడు నందుతో కలిపి సుమారు 50 ఒరిస్సాకు చెందిన కుటుంబాలు ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నందు మాట్లాడుతూ స్థానికేతురులైన ఒరిస్సా వాసులను అందరించిన ఘనంత సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వారిని స్థానికేతురులు అనే వ్యత్యాసం చూపకుండా సోదర భావంతో ఆదరించి వారికీ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్ ఉన్నత మనసుకు నిదర్శనం అన్నారు. మమ్మల్ని ఇంత బాగా ఆదరించిన బీఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేసి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరంను భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం అందిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరినవారిలో జనార్దన్ గౌడ్, రాకేష్, ఖన్నా, కిరణ్, మారుతీ, ఫణి, రతన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ బీబీ పాటిల్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జహీరాబాద్ ఎంపీ, టీవీఎల్‌ఎఫ్ చైర్మెన్, బీబీ పాటిల్ జన్మదిన వేడుకలు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని వీరశైవ లింగాయత్ సమాజం కార్యాలయంలో సంఘ సభ్యులు, బీఆర్‌ఎస్ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌ల పాటు వీరశైవ లింగాయత్ సమాజం ప్రముఖులు హాజరై కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛ మందచేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన వేడుకలు ఇంతటి పండుగ వాతావరణం జరగడం ఎంతో సంతోషంగా ఉందని బిపి పార్టీలు అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు కోనాపురం మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి వీరేశం, గౌరవాధ్యక్షులు శంకర్, బోడపల్లి వీర్ శెట్టి, కోశాధికారి విజయ్ కుమార్, సమాజం సభ్యుల తోపాటు బీఆర్‌ఎస్ నాయకులు బాలు, దోపతి సంపత్ రెడ్డి, రాయి విగ్నేష్, కెవి. రాజు, సునీల్, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కె .పి.వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. తమ కాలనీ లలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలి



నవతెలంగాణ-దుండిగల్

భారత రాష్ట్ర సమితి పార్టీ బూత్ స్థాయి సమావేశాలలో భాగంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద , మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా 22వ డివిజన్ కార్పొరేటర్ పైడి మాధవి, ఎన్ఎంసీ బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి ఆధ్వర్యంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్ గారి ఆధ్వర్యంలో ఎడీఆర్, మకుట మై స్పేస్1 అపాట్‌మెంట్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ప్రజాప్రతి నిధులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, మేయర్, పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతిని ధులు, సభ్యులు జరిగిన అభివృద్ధిని తెలియజే స్తూ...ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి, అదే విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమాభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు వంటివి వివరించాలని తెలిపారు. మరోసారి ఎమ్మెల్యే కేపీ వివేకా నంద గారి నాయకత్వాన్ని బలపరుస్తూ భారీ మెజారిటీతో వారి గెలుపునకు కృషి చేయ గలరని తెలియజేశారు. ఈ సమావేశంలో గౌరవ కార్పొరేటర్లు ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, మేకల వెంకటేష్, గాజుల సుజాత, ఆగం రాజు ముదిరాజ్, కోలన్ వీరేందర్ రెడ్డి, బాలాజీ నాయక్, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం



● కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీఎం కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె వెంకటాపురం గురుద్వారా చంద్రపురం కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మల్కాజిగిరి నియోజక వర్గంలో మరో మారు బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, దీని కోసం తామంతా సమిష్టిగా పని చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో అల్వాల్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని, మరింత అభివృద్ధి కోసం ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్‌ను గెలిపించా లని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విఎన్ రాజు, శ్రీనివాస్, జార్జ్, మల్లేష్ గౌడ్, సూర్య ప్రకాష్ రెడ్డి, రాజు, ప్రేమ్ కుమార్, నిర్మలరెడ్డి, వీణ, తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులు

సమన్వయంతో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



ఆదేశించారు. జిల్లాలో అక్రమ మద్యం, నగదుపై గట్టి నిఘా ఉంచాలని, పట్టుకున్న నగదు జమకు సత్వరమే అకౌంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ లలో నిఘా పెంచి ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలని, నగదు దొరికితే ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీకి అన్ని ఆధారాలతో సమర్పించాలని సూచించారు. సరైన ఆధారాలు సమర్పించిన వారి నగదును నిబంధనల ప్రకారం విడుదల చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై ఉన్నత స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని, అధికారులు ఎన్నికల విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం పనికి రాదని తెలిపారు. ఫిర్యాదులపై నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, వాహనాల తనిఖీలు, ఇతర తనిఖీల్లో పట్టుబడిన నగదు, బంగారం, మద్యం సీజ్ చేసే సమయంలో అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి రమణమూర్తి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి (డీసీవో) శ్రీనివాసమూర్తి, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా సంక్షేమాధికారి కష్ణారెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం రవీందర్, నోడల్ అధికారులు, పోలీసు, ఎక్సైజ్, ఇన్కమ్ట్యాక్స్, జీఎస్టీ అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్సీ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్రూమ్, పోలింగ్ కేంద్రాల పరిశీలన

శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలకు అవసరమైన పూర్తి ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని, ఈ విషయంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించరాదని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ శాసనసభ నియోజకవర్గానికి (045) సంబంధించి అల్వాల్‌లోని లయోలా కళాశాలలో ఉన్న పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూంలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అక్కడే డీఆర్సీ కేంద్రంలో పార్కింగ్, పోస్టల్ బ్యాలెట్ శిక్షణ, భోజన వసతులు తదితర వివరాలను రిటర్నింగ్ అధికారి సైదులును అడిగి తెలుసుకున్నారు. ఆయా విషయాలపై రిటర్నింగ్ అధికారి సైదులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు, కాల్సెంటర్, సువిధ యాప్‌లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఆర్వో, ఏఆర్వోలతో ఫారం 6,7,8, పోస్టల్ బ్యాలెట్ 12(డీ)కి డిస్పోజల్స్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 6 లక్షలా 69వేల ఓటర్లు ఉన్నారని, ఇందుకు 582 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 41 రూట్స్‌లలో దుండిగల్, కొంపల్లి, నిజాంపేట, బాచుపల్లి, గాజుల రామారం, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో 9 ఏఆర్వోలు విధులు నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, అధికారుల సమన్వయంతో పార్కింగ్, ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగే కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్‌కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నియమ నిబంధనలపై బాలానగర్ ఏసీపీ ఉమాకాంత్‌కు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి పులి సైదులు, ఈఆర్వోలు, ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

దేశంలో తొలిసారిగా మెలోడే వాయిస్ క్లినిక్

● సెంచురి హాస్పిటల్‌లో ఆఫీసు బేస్ట్ లారింగాలిజీ విధానంలో ఈఎన్‌టీ డాక్టర్స్ ట్రైనింగ్ సదస్సు

నవతెలంగాణ-సిటీబ్యూరో

బొంగురు గొంతుకి, స్వరనాడుల్లో ఏర్పడ్డ పొలిప్స్, కణుతులకు ఆపరేషన్ అవసరం లేకుండా పేషెంట్ మాట్లాడుతున్న సమయుంలోనే లేజర్‌తో తీసివేసే ఆధునిక చికిస్తా విధానన్నే ఆఫీసు బేస్డ్ లారింగాలిజిగా వ్యవహరిస్తారు. ఈ విధానంలో స్వర నాడుల్లో ఏర్పడ్డ కణుతులు పెద్ద మత్తు, ఆపరేషన్ అవసరం లేకుండా అవుట్ పేషెంట్‌లోనే చిన్న మత్తు ద్వారా తీసే వేసే అవకాశమున్నది. దీనివల్ల పేషెంట్‌కు తక్కువ ఖర్చుతో ట్రీట్‌మెంట్ లభించటం మాత్రమే కాకుండా ప్రాణానికి భద్రత కూడా ఎక్కువగా ఉండే అవకాశమున్నది. మన దేశంలో ఈ విధానం ప్రస్తుతం ఒక్క మెలోడీ వాయిస్ క్లినిక్ సెంచురీ హాస్పిటల్‌లో మాత్రమే లభిస్తున్నది. ఈ విధానం దేశంలోని ప్రజలందరికీ అందాలని, దేశంలోని ఈఎన్‌టీ డాక్టర్స్‌కు ట్రైనింగ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సదస్సు నిర్వహించారు.

దేశ విదేశాల నుంచి రిజిస్ట్రేషన్లు..

సుమారు 30 మంది దేశ విదేశాల నుంచి ఈఎన్‌టీ డాక్టర్స్ ఈ సదస్సుకు రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సదస్సుకు ప్రముఖ వాయిస్ సర్జెన్, ఫౌండర్ ది అసోసియేషన్ ఆఫ్ ఫోనోసర్జన్ ఆఫ్ ఇండియా డాక్టర్ వి.ఫణీంద్రకుమార్ కోర్సు డైరెక్టర్‌గా ఉంటారు. ఈ సదస్సు ఈ నెల 28, 29 తేదీల్లో జరిగింది. మెలోడీ వాయిస్ క్లినిక్ డివిజన్ సెంచురీ హాస్పిటల్, వాయిస్ ఫౌండేషన్ యూఎస్ఏ, ఏఓఐ టీఎస్ అండ్ హైదరాబాద్, టీఏఎస్ఎల్‌పీఏ సంయుక్తంగా నిర్వహిస్తారు. డాక్టర్ కె.సత్యనారాయణ, ప్రెసిడెంట్ అసోసియేషన్ ఆఫ్ ఫోనోసర్జన్స్ ఆఫ్ ఇండియా చీఫ్ గెస్ట్‌గా ఉన్నారు. డాక్టర్ గంగాధర్, డాక్టర్ హెమంత్ ఆఫ్ సెంచురీ హాస్పిటల్, డాక్టర్ ద్వర్‌కాంత్‌రెడ్డి, డాక్టర్ సేకేర్‌రెడ్డి, డాక్టర్ రన్‌భీర్ సింగ్, డాక్టర్ నాగేందర్ స్పెషల్ ఇన్వైటీస్‌గా ఉన్నారు. మనిషికి స్వరమన్నది ఓ వరం. మాటలు మాట్లాడాలన్నా, పాటలు పాడాలన్నా, వాదన వినిపించాలన్నా, లాలించాలన్నా కోపగించుకోవాలన్నా, ప్రస్ఫుటంగా ఓ విషయం వెల్లడించాలన్నా, అవతలి వారిని ఆకట్టుకోవాలన్నా.. అన్నింటికీ ఉపయోగపడేది స్వరమే. గాయకులు, డబ్బింగ్ కళాకారులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, టీవీ ప్రజెంటర్లు, న్యూస్ రీడర్లు.. ఇలా అందరికీ సీరం చాలా ముఖ్యమైనది. వీళ్లంతా దాదాపు ప్రతిరోజూ స్వరాన్ని ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో చిన్న చిన్న సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే తగిన వైద్యులకు చూపించు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా ఉన్నాయి.. జీవనశైలి మార్పుల ద్వారా చాలా వరకు స్వర సమస్యలను అధిగమించే అవకాశం ఉంటుంది. ధూమపానం, మద్యపానం స్వరానికి అత్యంత ప్రమాదకారులు. వాటిని పూర్తిగా మానేయడం ఉత్తమం. కెఫిన్ (కాఫీలో ఉంటుంది), ఆల్కహాల్.. ఈ రెండింటి వల్ల గొంతు, స్వరపేటిక ఎండిపోతాయి (నిర్జలీకరణ). అందువల్ల వాటిని నివారించాలి. తప్పనిసరిగా తాగాల్సి వచ్చినా, తగినంత నీళ్లు తాగుతుండాలి. స్వరతంత్రులు బాగా హైడ్రేటెడ్‌గా ఉంటే స్వర సమస్యలు చాలా వరకు రావు.

వాయిస్ థెరపీ, ఫోనో సర్జరీ



ఒకవేళ ఇలాంటి వత్తి నిపుణుల్లో ఎవరికైనా గొంతు కొంచెం సమస్యగా ఉందని అనిపిస్తే వెంటనే వాయిస్ స్పెషలిస్టులకు చూపించుకోవాలి. సాధారణ ఈఎన్‌టీ వైద్య నిపుణులు వీటికి పరిష్కారం చూపించలేకపోవచ్చు. స్వరనాడులకు పక్షవాతం రావడం, థైరాయిడ్ శస్త్రచికిత్సలు చేయించుకోవడం వల్ల కొందరికి పూర్తిగా మాట పడిపోవచ్చు. అలాంటి వారికి కూడా శస్త్రచికిత్సలతో నయం చేసే అవకాశం ఉంది. కొందరు మగవారికి ఆడగొంతు ఉండటం, ఆడవారికి మగ గొంతు ఉండటం వల్ల సామాజికంగా సమస్యలు ఎదుర్కొంటారు. అలాంటి వారిలో ఫోనో సర్జరీ అనే ప్రక్రియ ద్వారా వారికి మాట తీరు మార్చుకోవచ్చు. ఇక గాయకులు, డబ్బింగ్ కళాకారుల్లాంటి వారిలో కొందరికి స్వరనాడుల్లో పోలిప్స్ ఏర్పడతాయి. మరికొందరికి కేన్సర్ కారణంగా కణితులు ఏర్పడే ప్రమాదముంది. ఇలాంటి వారికి శస్త్రచికిత్స అవసరం లేకుండా కూడా లేజర్ లారీనజేయల్ ప్రోసీజర్స్ చేయొచ్చు. ఇక సమస్య ప్రారంభ దశలోనే వారికి శస్త్రచికిత్సల వరకు వెళ్లక్కర్లేకుండా వాయిస్ థెరపీలతో నయం చేయసే అవకాశం ఉంది.

బండారికి మద్దతుగా బొంతు శ్రీదేవి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ సీతారాం నగర్ కాలనీ, మారుతీనగర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. సందర్భంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు, ఉద్యమకారులు కాలనీవాసులు పాల్గొన్నారు.

మేడ్చల్ జెండా.. వజ్రేష్ ఎజెండా



(మొదటిపేజీ తరువాయి)

జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రరెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్‌లతో పాటు ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వేలాది మంది బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం ఉత్సాహాన్ని నింపింది.

అనేక ఆరోపణలు.. అంతకుమించి వివాదాలు

మంత్రి చామకూర మల్లారెడ్డి నిరంతరం ఎదో ఒక విధంగా వార్తల్లో ఉండడం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఈ విషయంలో అతడిపై అనేక సెటైరికల్ వీడియోలు, సామాజిక మాధ్యమాల్లో ఉన్నాయి. మల్లారెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. మూడు చింతలపల్లి మండల పరిధిలోని ఓ గ్రామంలో ఎస్టీ సామజిక వర్గానికి చెందిన వారి అసైన్డ్ భూములను అప్పనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడనే ఆరోపణలు వచ్చాయి. ఆయన బంధు మిత్రులు కూడా దేవరయంజాల్‌లోని ఎండోమెంట్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారనే ఆరోపణలున్నారు. సొంత పార్టీ నేతలకు కార్పొరేషన్, కౌన్సిలర్, ఎంపీటీసీ సీట్ల కోసం కోట్లాది రూపాయలు వసూళ్లు చేశారనే ఆరోపణలు సామాజిక మాధ్యమాలలో ట్రెండ్‌నే సృష్టించాయి. అవన్నీ అలా ఉంచితే సొంత పార్టీ నాయకులపై, ప్రజాప్రతినిధులపై నోరు జారడం, వర్గాలను పెంచి పోషించడం విభేదాలు కల్పించడం లాంటి విమర్శలు మల్లారెడ్డిపై అనేకం. అతని ఇంటిపై, విద్యా సంస్థలపై ఐటీ సంస్థ వారు దాడులు చేసిన సందర్భంలో మల్లారెడ్డి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. అనేక చోట్ల ఆదాయపు పన్ను ఎగ్గొట్టారనే ఆరోపణలు, మెడికల్ కాలేజ్‌లో అవకతవకలు లాంటి ఆరోపణలపై కేసులు నమోదు కావడం లాంటివి కూడా ఆయనకు వ్యతిరేకతను పెంచే అవకాశం ఉంది.

ఏకపక్ష నిర్ణయాలతో దూరమవుతున్న క్యాడర్

మల్లారెడ్డి మంత్రి అయ్యాక నియంతృత్వ పోకడలను సాగిస్తున్నారని, పార్టీ నిర్మాణం కోసం కష్టపడిన వారిని పక్కన పెట్టాడని, ఆయనకు రాజకీయమంటే విద్యా సంస్థల వ్యాపారంలాగా మారిందనే విమర్శలు ఉన్నాయి. మల్లారెడ్డి వ్యవహార శైలి నచ్చకనే గతంలో ఘటకేసర్ ఎంపీపీగా ఉన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అంతేకాకుండా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని అనేక వేదికలపై తీవ్రంగా అవమానాల పాల్జేశాడని సుధీర్‌రెడ్డి అందుకే పార్టీ మారారనే వాదనలు ఉన్నట్టు సమాచారం. నియోజకవర్గం మొత్తం బీఆర్ఎస్ పార్టీ కాకుండా మల్లారెడ్డి కుటుంబానిదే పెత్తనం నడుస్తున్నదని సీనియర్ నాయకులు సూచనలు, సలహాలు ఏనాడూ కూడా పరిగణలోకి తీసుకోరనే వాదనలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో మంత్రి కోడలు ఒక కార్పొరేషన్‌కు చెందిన అధ్యక్షుడిపై చిర్రుబుర్రులాడడంతో అతను తీవ్ర మనస్తాపానికి గురి కావడంతో మంత్రి బుజ్జగించారని తెలిసింది. ఇవన్నీ మనసులో పెట్టుకున్న సీనియర్ నాయకులు, కొంతమంది ప్రజాప్రతినిధులు లోలోపల మదనపడుతునే అయిష్టంగా పార్టీలో కొనసాగుతూ సమయం వచ్చినప్పుడు బ్లాస్ట్ కావాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం.

ఆ నలుగురు ఒక్కటిగా..

గతంలో వేర్వేరు పార్టీలలో ఉంటూ ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రత్యర్థులుగా పోటీ పడిన నలుగురు నాయకులు నేడు ఒకే గొడుగు కిందకు వచ్చారు. మల్లారెడ్డిని ఎలాగైనా మేడ్చల్ నుండి పంపించాలనే ఏకైక అజెండాతో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, 2009, 2018 లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన నక్క ప్రభాకర్ గౌడ్, మూడుచింతలపల్లి జెడ్పీటీసీగా ఉన్న సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఏకతాటిపైకి వచ్చారు. తమ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్)ను ఎలాగైనా గెలిపించుకోవాలనే సంకల్పంతో సమిష్టిగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. దీనికి తోడు నియోజకవర్గంలో దశాబ్దాలుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోసం అహర్నిశలు పనిచేసిన అనేకమంది ఉద్యమకారులు కూడా గులాబీని వీడి హస్తం అందుకుంటున్నారు.

వజ్రేష్‌కు జన నీరాజనం

మేడ్చల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్న తోటకూర వజ్రేష్ యాదవ్‌కు మేడ్చల్ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా తోటకూర వజ్రేష్ యాదవ్ స్థానికుడు కావడం, గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ప్రజల్లో సానుభూతి ఉంది. గతంలో కంటే వజ్రేష్ యాదవ్‌లో మంచి పరిణితి రావడం కూడా ఆయన విజయానికి కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు.

కలిసి రానున్న కాంగ్రెస్ హవా..

పోలింగ్‌కు ఇంకా నెల రోజుల సమయం ఉన్నప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పలు సర్వేలు, సామజిక మాధ్యమాలలో చర్చలు జరుగుతుండడం మేడ్చల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రౌష్ యాదవ్‌కు శుభపరిణమంగా చెప్పవచ్చు. మేడ్చల్‌లో సెటిలర్లు నివాసం ఉంటారు. ఉమ్మడి నల్గొండ, వరంగల్‌తో పాటు మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల ప్రజలు అధికంగా ఉంటున్నారు. ఆయా జిల్లాల్లో కాంగ్రెస్ గాలి వీస్తుండడంతో ఇక్కడ కూడా కాంగ్రెస్‌కే ఓటు వేస్తామనే చర్చ బలంగా జరుగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కి రావాలంటే మేడ్చల్‌లో వజ్రేష్ యాదవ్‌నే గెలిపించాలనే చర్చ కూడా అటు రెడ్డిల్లో రావడం ఆయనకు మరింత బలాన్ని చేకూరు స్తోంది. ఏదేమైనా కొన్ని లోపాలను సరిదిదు ్దకుని నాయకులంతా ఏకతాటిపై పనిచేస్తే మల్లారెడ్డి ఓటమి ఖాయమనే సంకేతాలు ఎప్పుడో చొచ్చుకెళ్లాయి.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



యువజన కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుశాంత్‌గౌడ్

నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్‌లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుశాంత్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సిహులు యాదవ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుశాంత్‌గౌడ్, రుక్షువర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను గడపగడకు ప్రచారం చేయాలన్నారు. 30 రోజులు సమన్వయంతో కష్టపడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీలు అఖిలేష్‌రెడ్డి, ఎంసీపల్లి మండల యూత్ అధ్యక్షుడు వైద్యనాథ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, వైస్ ప్రెసిడెంట్ రామిడి శశిధర్‌రెడ్డి, మదన్ మెహన్‌రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ నర్సింహులు, నాయకులు వెంకటష్, బాల్ నర్సింహ, వీరేశం గుప్తా, బస్వారెడ్డి, శీకాంత్ గౌడ్, గోపి, హిరాలాల్, మాల్లారెడ్డి, శేఖర్ యాదవ్ ,యూసుఫ్, మల్లేష్ యాదవ్, సందీప్, నర్సింహ, భానుచందర్ పాల్గొన్నారు.

కేబీఆర్ పార్క్ వద్ద రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనా వాక్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ వ్యాప్తంగా అన్ని రకాల క్యాన్సర్ల కంటే రొమ్ము క్యాన్సర్ కేసులు ఈ మధ్య కాలంలో అత్యధికంగా నమోదు అవుతున్నాయని గాంధీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, వీ ఫర్ ఉమెన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రతిభా లక్ష్మీ తెలిపారు. రొమ్ము క్యాన్సర్‌పై మహిళల్లో అవగాహన పెంచేందుకు అక్టోబర్ రొమ్ము క్యాన్సర్ అవగాహనా నెల కావడంతో జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద 2కే వాక్ నిర్వహించారు. ఈ వాక్‌నిజెండా ఊపి విశాల్ బేబీ, ఆహ్లాద, బండి రమణా దేవి ప్రారంభించారు. ఈ నడకలో మహిళలు, విద్యార్థులు 100 మందికి పైగా పాల్గొన్నారు. మహిళా సాధికారత కోసం తమ సంస్థ పని చేస్తోందని, రొమ్ము క్యాన్సర్‌పై మహిళల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డాక్టర్ ప్రతిభాలక్ష్మీ తెలిపారు. ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి రొమ్ము క్యాన్సర్ వస్తోందని, చాలా మంది వృద్ధాప్యంలో క్యాన్సర్ వస్తోందని అనుకుంటున్నారని.. కానీ ఈ రొమ్ము క్యాన్సర్ 18 ఏండ్లు పైబడిన యువతుల్లో కూడా వస్తుందని తెలిపారు. అవగాహన కల్పిస్తే మరణాలు తగ్గించవచ్చున, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, దురలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి జీవన శైలి అలవరుచుకోవడం వల్ల రొమ్ము క్యాన్సర్ రాకుండా నియంత్రించగలం అన్నారు. వేరే దేశాల కంటే మన దేశంలో మరణాల రేటు ఎక్కువగా ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా జయించవచ్చునని, రొమ్ములో గడ్డలు, వాపు, రొమ్ము మీద చర్మంలో మార్పులు కనిపిస్తే, సంకలల్లో గడ్డలు అయితే, వెంటనే అప్రమత్తమై, నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. కీమోథెరపీ రేడియోథెరపీ వంటి అనేక చికిత్సా విధానాలు ఉన్నాయని తెలిపారు. అక్టోబర్ నెలను అంతర్జాతీయ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ క్యాన్సర్ వైద్యులు డాక్టర్ విశాల్, ప్రభుత్వ వైద్యురాలు అలియాబాద్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ మదన్ మోహన్, మానసిక వైద్యులు డాక్టర్ సంధ్య, సిటీ కాలేజ్ నుంచి డాక్టర్ సుధక్షన, బేగంపేట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నుంచి డాక్టర్ మాధురి, వీ ఫర్ ఉమెన్ సంస్థ సభ్యులు డాక్టర్ విజయలక్ష్మి, సురేష్, అభిరాం, అశ్విని, జి.జయరాం, చల్ల శ్రీనివాస్, నిఖత్ సుల్తానా, మనోజ్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా ముజీబ్



శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన శామీర్ పేటకు చెందిన ముజీబ్‌ను ఆదివారం శామీర్‌పేట గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ అరుణ్ నాయకులు బాలరాజ్ గౌడ్, మేకల ఆంజనేయులు, భిక్షపతి, షఫీ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
సోమవారం | అక్టోబర్ 30 . 2023 | www.navatelangana.com

ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత కేసీఆర్‌దే

- కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయండి
- మేడ్చల్ అసెంబ్లీ జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్



ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని అరికట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. అవినీతి పాలనను అంతమొందించి, తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం కోసం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. మేడ్చల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డికి తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ (జంగయ్యయాదవ్)ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీ రుణం తీర్చుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఆదివారం జమ్మిగడ్డ ప్రాంతంలోని వివిధ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్స్ కొత్త రామారావు, పావని మణిపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటేసి తననను గెలిపిస్తే కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో ప్రజలు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొని బీఎల్ఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో బేతాల బాలరాజు, షేర్ మణెమ్మ, కందుల లక్ష్మీనారాయణ, కుమారస్వామి, మురళీ పంతులు, శిరీషారెడ్డి శోభారెడ్డి, రమాదేవి, రమేష్‌చారి, రహీం తదితరులున్నారు.

బండారికి 5 వేల ఓట్లు వేసేలా ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ బ్రహ్మపురి కాలనీ అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి తమ కాలనీలోని 5 వేల ఓట్లు వేసేలా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ఉద్యమ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని గెలుపు ఖాయమని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని 294, 295 బూత్ నెంబర్ 16వ వార్డుల్లో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే నాయకుడని గెలిపించాలని కోరారు. ఉన్నోడు.. లెనోడు, కుల మతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని అభివృద్ధి చేసే మల్లారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు చేసిన మల్లారెడ్డిని ఆశీర్వదించాలన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు కుతుబ్, నాయకులు శశబేగం, హబీబ్ సలీం, సారా మురళీగౌడ్ , కెస్కార్, అస్లాం, జహంగీర్, ఫాయీం, పిట్ల విజయ్, జవీద్ , సందీప్ చారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మూడు చింతలపల్లి మండలంలోని అనంతారం పోతారం గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో వంగ నాగార్జునారెడ్డి, ఎంసీపల్లి మండల బీజేపీ సెక్రటరీ దేవేందర్‌గౌడ్, కోఆప్షన్ శివరామ్ రెడ్డి,శివగణేశ్, శ్యామ్సన్‌రాజ్, అరవింద్‌రెడ్డి, శ్రావణ్ రెడ్డి, మధురెడ్డి, చందు పటేల, వరుణ్, బాబు, యాదవ్, ప్రదీప్ యాదవ్, నవీన్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, సంజయ్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, ఐలేన్ యాదవ్, సాయి గౌడ్, ప్రశాంత్, సోను తదితరులున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంసీపల్లి మండల అధ్యక్షుడు గుండ్లపల్లి మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ రెడ్డి, మేడ్చల్ ఏఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ హరిమోహన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాంరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా బీఆర్ఎస్ : బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చిల్కానగర్ డివిజన్‌లో మధుసూదన్‌రెడ్డి, ఈరేల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కూరగాయల కమిటీ అసోసియేషన్ సభ్యులకు స్వచ్ఛందంగా ఐడీ కార్డులను పంపిణీ చేశారు.

కూరగాయల మార్కెట్ సభ్యులందరూ బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం బండారికి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాడూరి శ్రీనివాస్, రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, మోట్టే రమేష్, రవీందర్, రామకృష్ణ, రాజ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు చేర్యాల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, భూపతి, నరసింహ ముదిరాజ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సండే మార్కెట్ కూరగాయల కమిటీ అసోసియేషన్ సభ్యులు

అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి రాజేష్, రవి, నాగరాజు, కనకయ్య, ఎల్లయ్య, విజయ్ కుమార్, భిక్షపతి, లక్ష్మీ, రమ, రాజ్యలక్ష్మీ, పద్మ, అండాలు, మంగమ్మ, కూరల కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గాలిలో మంత్రి మల్లారెడ్డి కొట్టుకుపోవడం ఖాయం

- తూంకుంట మున్సిపాలిటీ
- కాంగ్రెస్ బీసీసెల్ అధ్యక్షుడు పెండెం లక్ష్మీ నారాయణ

నవతెలంగాణ-శామీర్‌పేట



మేడ్చల్‌లో కాంగ్రెస్ గాలి వీస్తుందని, కాంగ్రెస్ గాలికి మంత్రి మల్లారెడ్డి కొట్టుకుపోవడం ఖాయమని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు పెండెం లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..ప్రజలు అధికార మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా బీఆర్ఎస్ నాయకుల తీరు ఉందన్నారు. మల్లారెడ్డి పేరు చెప్పి కొందరు నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఆయన ఓటమికి ఇదే ప్రధాన కారణం అవుతుందన్నారు. నవంబర్ 30 ఎప్పుడొస్తదా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. ప్రజలు మల్లారెడ్డిని మేడ్చల్‌లో ఓడించాలని కసితో ఉన్నారని పేర్కొన్నారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ చాపకింద నీరులా విస్తరిస్తోందన్నారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయం అన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు రెండుసార్లు కేసీఆర్‌ను గెలిపించామని ఈ సారి కాంగ్రెస్‌కు గెలిపిస్తామని చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు.

మత విద్వేష బీజేపీని అడ్డుకుందాం



- జవహర్ నగర్‌లోని ప్రజా సంఘాల నేతలు

నవతెలంగాణ-జవహర్‌నగర్

మత విద్వేష బీజేపీని అడుగడుగునా అడ్డుకుందామని, దేశంలోని పేదల సొమ్మును ఆదానీ, ఆంబానీలకే దోచిపెట్టిన కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడదామని జవహర్‌నగర్ ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం కార్పొరేషన్‌లోని మగ్దూం భవన్‌లో కార్మిక మహిళ సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మస్తానీబీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేఖ విధానాలపై ప్రజా సంఘాలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తానీ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంలో సామాన్యుడు బతుకలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. జీఎస్టీల పేరుతో బీజేపీ అడ్డగోలు పన్నులు విధిస్తూ నిలువునా దోస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీకి సింగిల్ డిజిట్ సీట్లు కూడా రావని, పెట్రోల్, డిజీల్, గ్యాస్ ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో షేక్షావలీ, యాదగిరి, శివన్నారాయణ, కిరణ్, రమణ, సింగరాయ్ గౌడ్, పాషామియా, మబ్బు బాలు, వెంకటచారి, జంగిడి శ్రీనివాస్, జేవేద్, పుణ్యావతి, ఆంజనేయులు, కాలేషా తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

నేడు టీ.వీ. నటీనటులకు

అక్కినేని శత జయంతి అవార్డులు

నవతెలంగాణ-కల్చరల్

విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతిని పురస్కరించుకొని ఆయన పేరిట ఏర్పాటు చేసిన అవార్డ్స్‌ను టీ.వీ రంగం లో పేరు పొందిన నటీనటులకు సోమవారం రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో అందజేస్తామని సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి ఆమని, యూ బ్లడ్ అధినేత జగదీష్ తెలిపారు. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నటులు మురళి మోహన్, పోలీస్ హూసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ దామోదర్ గుప్తా సంఘ సేవకులు తాటికొండ పట్టాభి, వై.విజయ కుమార్, కళ పత్రిక రఫీ, కుసుమ బోగ రాజు ఎస్ రామచందర్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

అవార్డ్స్ అందుకొనే వారిలో అశోక్ కుమార్, కాదంబరి కిరణ్ కుమార్,వినోద్ బాల,సమీర్,రూపదేవి, శ్రుతి, సన, శిల్ప, ఢిల్లీ రాజేశ్వరి, రవి కిరణ్,వైభవ్ సూర్య, రామ కృష్ణ ఉన్నారు. కార్యక్రమంలో తొలుత అక్కినేని శత చిత్రాలలోని పాటలను రవీంద్ర భారతి సమావేశమందిరంలో ఆమని, సుభాష్, మిత్ర, శ్రీనివాస్ రాజన్, కల్యాణి తదితరులు ఆలపిస్తారు.

అభ్యర్థులు ఖరారు.. ప్రచారం ముమ్మరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్‌లో ఎన్నికల వేడి మొదలైంది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేలా ప్రచారాలు షురూ చేశాయి. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ రెండు విడుతల్లో ఒకటి మినహా గ్రేటర్‌లోని అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయగా.. రెండు స్థానాలు మినహా బీఆర్ఎస్ సుమారు నెల రోజుల క్రితమే అభ్యర్థులను ప్రకటించడంతో పోటాపోటీగా ప్రచారం సాగిస్తున్నారు. అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించండి అని బీఆర్ఎస్ పాదయాత్రలు చేపడుతుండగా.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల పేరిట గడపగడపకు కాంగ్రెస్ పేరుతో ఓటర్లను తమవైపు తిప్పుకునే పనిలో నిమగ్నమైంది. బూత్ లెవల్ మీటింగ్‌లు, ఆత్మీయ సమ్మేళనాలు, కులసంఘాలతో భేటీ అవుతున్నారు. తమను గెలిపిస్తే వచ్చే అయిదేండ్లలో ఏమి చేయనున్నాయో చెబుతూ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాలు చేసున్నారు. ఈ రెండు పార్టీల అభ్యర్థుల ప్రచారాన్ని చూస్తున్న బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన ఆశావహులు టికెట్ తమకే వస్తుందన్న నమ్మకంతో ఆడపాదడపా ప్రచారాలు చేస్తూ.. కార్యకర్తలతో భేటీలు జరుపుతున్నారు. ఒకసారి టికెట్ ఓకే అయితే ప్రచారంలోకి వెళ్లేందుకు అన్ని రకాల ప్రణాళికలు వేసుకుంటున్నారు.

ఒకవైపు నామినేషన్లు.. మరోవైపు ప్రచారాలు..!

తెలంగాణ అసెంబ్లీకి పోటీ చేయనున్న అభ్యర్థుల జాబితాను బీఆర్ఎస్ పార్టీ రెండు నెలల కిత్రమే అభ్యర్థులు ప్రకటించిన విషయం తెలిసిందే. సీటు ఖరారైన అభ్యర్థులకు తాజాగా ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బి-ఫామ్స్‌ను సైతం అందజేశారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ కంటే ముందుగానే ఒక విడత ప్రచారం పూర్తిచేసుకున్నారు. ముషీరాబాద్‌లో ముఠా గోపాల్, అంబర్‌పేట్‌లో కాలేరు వెంకటేశ్, కంటోన్మెంట్‌లో లాస్యనందిత, సికింద్రాబాద్‌లో టి.పద్మారావు గౌడ్, జూబ్లీహిల్స్‌లో మాగంటి గోపినాథ్, ఖైరతాబాద్‌లో దానం నాగేందర్, సనత్ నగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కూకట్‌పల్లి మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ వివేకానంద, మల్కాజ్‌గిరిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ మంత్రి మల్లారెడ్డి పాదయాత్రతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వీరంతా ఇప్పటికే మొదటి విడత ప్రచారం పూర్తి చేశారు. బి-ఫామ్స్ కూడా అందుకుని నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతూ రెండో విడుత ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బస్తీ ప్రజలతో పాటు పింఛన్ అందుకుంటున్న వృద్ధులను టార్గెట్ చేసుకుంటూ ఈసారి మరింత మెజార్టీతో గెలువాలని చూస్తున్నారు.

ప్రచారం.. కరపత్రాల పంపిణీ..

అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ వ్యూహాత్మక ఎత్తుగడలు అమలు చేస్తూ వచ్చింది. బీఆర్ఎస్‌కు దీటుగా బలమైన వారిని పోటీలో నిలిపేందుకు భారీ కసరత్తు చేసింది. తెలంగాణలో ఈసారి ఎలాగైన అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అభ్యర్థుల ఎంపిక.. వారి జాబితా ప్రకటించడంలో కొంత ఆలస్యం చేసింది. మొత్తంగా రెండు విడతలో గ్రేటర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వంద సీట్లను ప్రకటించింది. హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలో చార్మినార్ మినహా 19 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. దీంతో వారంతా ప్రచారంలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు అభ్యర్థులు ఇప్పటికే పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. గడపగడపకు కాంగ్రెస్ పేరుతో డివిజన్ల వారీగా నియోజకవర్గాన్ని చుట్టేసే పనిలో పడ్డారు. అంతేగాక వివిధ మాధ్యమాల ద్వారా బీఆర్ఎస్‌ను ఎండగట్టే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. ముషీరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్, సనత్‌నగర్ డాక్టర్. కోటా నీలిమా, నాంపల్లి ఫిరోజ్‌ఖాన్, గోషామహల్ ఎం.సునీత మలక్‌పేట్ షేక్‌అక్బర్, చాంద్రాయణ్‌గుట్ట బోయ నగేష్, సికింద్రాబాద్‌లో ఎ.సంతోష్ కుమార్, కార్వాన్ ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్‌హజ్రి, యాకూత్ పురా కె.రవిరాజు, బహదూరపూర్ రాజేశ్ కుమార్ పులిపాటి, మల్కాజ్‌గిరి మైనంపల్లి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ కోలన్ హనుమంత్‌రెడ్డి, ఉప్పల్ ఎం. పరమేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ వజ్రేష్ యాదవ్‌లు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. అంబర్‌పేట్ రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ విజయా రెడ్డి, జూబ్లీహిల్స్ అజరుద్దీన్, కంటోన్మెంట్ వెన్నెల, కూకట్ పల్లి బండి రమేష్ ప్రచారంలోకి వెళ్లేందుకు సిద్దమౌవుతున్నారు. ఇదిలావుంటే గ్రేటర్‌లో బీజేపీ పరిస్థితి మరి దారుణంగా తయారైంది. ఇక్కడ ప్రచారంలో పూర్తిగా వెనకబడిందనే చెప్పుకోవాలి. నగరం నుంచి కేవలం ఏడుగురికి సీట్లు ఖరారు చేయగా.. అవి ఎంఐఎం బలంగా ఉన్న ఆరు స్థానాలే. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల కంటే బీజేపీ ఎన్నికల ప్రచారంలో పూర్తిగా వెనుకబడింది. బీఎస్పీ, టీడీపీ, ఇతర పార్టీలు అభ్యర్థులను ప్రకటించేందుకు కసరత్తు పూర్తి చేస్తున్నాయి.

ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరపడమే లక్ష్యంగా నగర సీపీ సందీప్ శాండిల్యా ఆదేశాల మేరకు నగరంలో వెస్ట్, సౌత్, ఈస్ట్, సెంట్రల్, నార్త్ జోన్, సౌత్‌ఈస్ట్ ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను చేశారు. ప్రజలు ఎలాంటి ఆపోహలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ధైర్యంగా వేసే విధంగా నగరవాసులకు భరోసా కల్పించారు.



గోషామహల్ నియోజకవర్గంలోని జాంబాగ్ డివిజన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొగిలి సునీతారావు ముదిరాజ్ ఇంటింటికి పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటి పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
I.A.9/2022 in O.S.282/2021

Between :
Smt. Reddy Satya Suneetha ...Petitioner/Plaintiff
And
Beesapu Adilakshmi &10 others ...Respondents/Defendants

NOTICE

To,
R-10: Vangara Suryanarayana, S/o. Javaharlal Nehru, R/at. Flat No.33, Nikhila Apartments, Somasundar Nagar, Bagh Ameerpet, Hyderabad City.
R-11: Vepuri Venugopal Das, S/o. Manoranjan Dass, aged 43 years, R/at AWHO Colony, Sector-A, 209, Goutham Enclave, Secunderabad.

Please take that the above named petitioner/plaintiff instituted the above suit for declaration and also filed Order 1 Rule 10 against you, etc., and the matter stands posted to **06-11-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-11-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

ALAJANGI RAMMOHAN, Advocate
Visakhapatnam, **Cell: 9440119620**

IN THE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE : RANGAREDDY DISTRICT : L.B.NAGAR
I.A. 675 OF 2023
IN
O.S.NO. 1701 OF 2011

Between:
Sri. Mahajan Gangadhar ....Petitioner/Plaintiff
AND
Smt.Nagaluri Sunitha ...Respondent/Defendants

To
1) Smt. Nagaluri Sunitha W/o. Late N.Sudhir Kumar, Aged about 43 years, Occ: Business, R/o. H.No. 8-5-32/34, Srinidhi Colony, Karman ghat, Saroornagar Mandal, Ranga reddy District.
2) Ms. Srija D/o. Late N.Sudhir Kumar, Aged about : 23 years, Occ: Student, R/o. H.No.8-5-32/34, Srinidhi Colony, Karmanghat, Saroornagar Mandal, Rangareddy District.
3) Master. Sai Lokesh S/o. Late N.Sudhir Kumar, Aged about 17 years, Occ: Student, R/o. H.No. 8-5-32/34, Srinidhi Colony, Karman ghat, Saroornagar Mandal, Ranga reddy District.
.....Respondent/Defendants

Please take notice that above named Plaintiffs have filed the above O.S.No.1701 of 2011 Against you and others and above case is posted to 14-11-2023, for your appearance kindly appear before the above court on above said date at 10.30. A.M. by person or through a pleader or through a pleader failing which the Hon'ble Court will be decide the matter on merits.

//BY ORDER OF THE COURT//

M/s.N. Gangadhar
L.Vishnu Prasad
Advocates
H.No.16-11-627/7,
Gaddiannaram,
Dilsukhnagar, Hyderabad

IN THE COURT OF THE HON'BLE 1-Additional Junior Civil Judge-Cum- XII Addl.Metropolitan Magistrate : AT RAJENDRANAGAR
O. S. No. 108 OF 2023

BETWEEN:
1. Naragudam Yadamma
2. Naragudam Somanath reddy
3. Naragudam Padmavathi
4. Naragudam Vishwanath Reddy
5. Naragudam Anusha

All are Residents of H.NO:3-5-86 Hyderguda,Rajendranagar Mandal, Ranga Reddy district.500048 .... Plaintiffs
AND
1. The mandal revenue officer Rajendranagar
2. All concerned.
.... Defendants

The Plaintiff respectfully submits that they are the only legal heirs and legal representatives of late Sri Naragudem Venkat Reddy S/o late Naragudem Penta Reddy, who died on 21-09-2021 at Century Hospital, Hydera bad. He died intestate leaving behind the plaintiffs herein as legal heirs and surviving sole legal representatives. Except the plaintiffs there are no other heirs of deceased late Sri. Naragudem venkat Reddy S/o late Naragudem Penta Reddy, The lineage and the relationship of the plaintiffs with the deceased late Sri Naragudem Venkat Reddyis as under.
2. Smt Naragudem Yadamma was blessed with two Daughters &two Sons i.e., the plaintiffs 2 ,3,4,5. The plaintiff No 1 was married to late Sri Naragudem Venkat Reddy. Out of the wedlock by plaintiff 1 & late Sri Naragudem venkatReddy they were blessed with two Daughters and two Son s i.e., plaintiffs 2 &3 ,4,5and the Husband of Plaintiff No1 died intestate on 21-09-2021.

Please take notice that the plaintiff filed the above Suit for declaration of legal heirs and all of you may appear before the above court on 03-11-2023 at 10.30 a.m., either in person or through an authorized Advocate and answer the claim of the plaintiff, falling which the matter will be decided as per material available on record.

Sd/-
K. ANIL CHARY B.com., LL.B.
ADVOCATE
SHOP NO:3, #3-4-174/7/1/1
PILLAR NO:140
BANK OF BARODA LANE, ATTAPUR, HYDERABAD -48 T.S
.CELL: 9542456729

IN THE COURT OF THE III ADDL. DISTIRCT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUKATPALLY.
LAOP NO. 323 OF 2017

Between
The Special Deputy Collector (LAO)
Hyderabad, Metro Rail Project. .....LAO/Referring Officer
AND
Mr Mahesh Kumar Divakar and others .....Claimants

To
1. Mr. Suresh S/o. Shanker Rao Tekmalkar, Age 71 years, Occ: Advocate, R/o. H No.3-1-449, Pooja Residency, Kachiguda, Hyderabad-500027 .... Claimant No. 8
2. Mr. Madhan S/o. Shanker Rao Tekmalkar, Age 68 years, Occ: Doctor, R/o. H No. 3-1-449, Pooja Residency, Kachiguda, Hyderabad-500027 ..... Claimant No. 9
3. Mr. Mohan S/o. Shanker Rao Tekmalkar, Age 61 years, Occ: Advocate, R/o. H No.3-1-449, Pooja Residency, Kachiguda, Hyderabad-500027. ....Claimant No. 10
4. Mr. Ananth S/o. Shanker Rao Tekmalkar, Age 63 years, Occ: Retired Bank Manager,R/o. H No. 3-1-449, Pooja Residency, Kachiguda, Hyderabad-500027. ....Claimant No. 11

Whereas the above LAOP was referred under section 18 of Land Acquisition ACT in respect of the properties acquired for widening of road from Erragadda to Kukatpally under Hyderabad Metro Rail Corridor and the above matter is coming for your appearance since long and you the above named persons i.e., claimant No's 8 to 11 and inspite of notices send by the Hon'ble court you have not make appearance so the Hon'ble court pleased to direct to issue notice to you through this paper publication and the matter is posted on 07.11.2023.

Therefore you are hereby directed to appear either personally or through an Advocate on 07.11.2023 at 10:30 am before the Hon'ble court, otherwise the matter will be decide in your absence basing on the records by setting you ex parte.

By order of the Court.
(G.Rajeshwar Rao)
Govt. Pleader
Flat No.204, Gokul Enclave
Opp:KukatpallyPolice Station,
Kukatpally,Hyderabad-500072.
Cell No: 9848419297

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

'బీఆర్ఎస్‌కే ఉంది ఓటు అడిగే హక్కు'

ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



నవతెలంగాణ - చైతన్యపురి

ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం శ్రీ రామకృష్ణపురంలో గడప గడపకూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట శ్రీధర్, పెండ్యాల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, శ్రీనివాస్, శేఖర్, వెంకటేష్ గౌడ్, జాహీద్, జగన్, శ్రీరాములు, శ్రీమన్నారాయణ, రమేష్, శ్యామ్ సుందర్ గౌడ్, లిక్కి ఊర్మిళ రెడ్డి, పటేల్ సునీత రెడ్డి, మారం సుజాత రెడ్డి, మాధవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి సిద్ధంకి కృష్ణారెడ్డి



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్న పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధంకి కృష్ణారెడ్డి.. సీడబ్ల్యూసీ మెంబర్, ఏఐసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. పెద్ద అంబర్ పేట మున్సిపల్ ఏర్పడిన అనంతరం మొదటి సారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికై, నాటి పాలక వర్గంలో వైఎస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019 సాధారణ శాసన సభ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ సారథ్యంలో బీఆర్ఎస్ లో చేరారు. తిరిగి 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద అంబర్ పేట మున్సిపల్ 23 వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి జైపాల్ రెడ్డి పై బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్ గా గెలుపొందారు. ఆ తర్వాత ఎమ్మెల్యే కిషన్‌రెడ్డితో చనువుగా ఉండడంతో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ నమ్మిన బంటుగా బీఆర్ఎస్‌లో తనదైన ముద్ర వేసుకున్నారు. కాలక్రమేణ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, తీరా ఎన్నికల్లో సమయంలో బీఆర్ఎస్ కు మొండి చెయ్యి చూపడంతో కార్యకర్తలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ముందస్తు ప్రణాలిక ప్రకారమే బీఆర్ఎస్ కు దూరంగా ఉంటూ వచ్చారని పలువురు రాజకీయ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలకు, బూత్ స్థాయి సమావేశాలకు డుమ్మా కొట్టారు. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీఆర్ఎస్‌ను విడోద్దంటూ బుజ్జగింపులు చేసినట్లు సమాచారం. అయినా చివరకు కాంగ్రెస్ పార్టీలో సిద్ధంకి కృష్ణా రెడ్డి చేరడంతో బీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రకటించారు.

మల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలువురు

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లెపాక మల్లేష్, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్, ఓరుగంటి కొండల్ ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలు..మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే బాట సింగారం రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ గంటా శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు పాలడుగు నాగార్జున, మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించండి



- కార్పొరేటర్ పవన్ కుమార్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బడంగ్ పేట్ కార్పొరేషన్ రంగనాయకుల కాలనీ 12వ డివిజన్‌లో కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ ఆదివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు గోవిందు భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గాయాల శ్రీరాములు, కార్మిక విభాగం అధ్యక్షులు చంద్రశేఖర్, యూత్ అధ్యక్షులు శివ, లింగం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

- కార్యకర్తలు అసహనానికి గురికావొద్దు
- మల్‌రెడ్డి రాంరెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

అధిష్టానం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా తాను ఎల్లప్పుడూ ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. కొత్త పేట్‌లోని సురభి ఎలైట్‌లో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించి ఎల్బీనగర్ టికెట్‌ను స్థానిక నాయకులైన మల్ రెడ్డి రాంరెడ్డికి లేదా జక్కిడి ప్రభాకర్ రెడ్డిలకు ఇవ్వాలని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానికంగా పార్టీ కోసం చాలా కాలం నుండి పనిచేస్తున్న నాయకులకు కాదని, నియోజకవర్గానికి సంబంధం లేని మధుయాష్కీకి పార్టీ టికెట్ కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో గెలిచి, బీఆర్ఎస్ పార్టీకి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అమ్ముడు పోయిన తర్వాత ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన ఘనత మల్ రెడ్డి రాంరెడ్డిదని కొనియాడారు. నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి..అటు ప్రజలకు ఇటు కార్యకర్తలకు ఎల్లప్పుడూ రాంరెడ్డి అందుబాటులో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించాలని, లేకపోతే గెలిచే స్థానం కోల్పోవాల్సి వస్తుందని అసహనం వ్యక్తం చేశారు. స్థానికులకు టికెట్ కేటాయిస్తే మేమందరం కలిసి పని చేసి పార్టీని గెలిపించు కుంటామని లేనియెడల పార్టీని వీడాల్సి వస్తుం దని హెచ్చరించారు. అనంతరం మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ తాను ఈ నియోజకవ ర్గంలో నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. నామినేషన్‌కు ఇంకా గడువు ఉన్నందున అధి ష్టానం పునరాలోచించాలని కోరారు. అధి ష్టానం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా తాను ఎల్లప్పుడూ అందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని సూచించారు.



ఎల్బీనగర్‌లో పట్టుబడ్డ రూ.5లక్షల నగదు

నవతెలంగాణ - హయత్‌నగర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆదివారం కొండ కింది భాస్కర్ అనే వ్యక్తి నుండి రూ.5లక్షల నగదును స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



అభివృద్ధి చేశాను కాబట్టే.. ఓట్లు అడుగుతున్నా

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాను కాబట్టే..మిమ్మల్ని ఓట్లు అడగడానికి వచ్చానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ గ్రామం రాజ రంజిత్ కాలనీలో గుండ్ల రాజిరెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలలో ఏఏ సమస్యలు ఉన్నాయో తనకు తెలుసు అని అన్నారు. దాదాపుగా అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. మళ్లీ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే, సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నాలుగు మున్సిపాలిటీలను రూ.100 కోట్ల నిధులతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో నీటి సమస్యను అధిగమించడానికి రూ.16 కోట్లతో ఓవర్ హెడ్ నీటి ట్యాంక్‌లను నిర్మించామని వివరించారు. ఇంకా తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు వెల్లడించారు. మీ అందరి ఆశీర్వాదంతో మరొకసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందాడ ముత్యం రెడ్డి, కౌన్సిలర్ కళ్యాణ్ నాయక్, బ్యాంక్ డైరెక్టర్లు జక్క రాంరెడ్డి, సామ సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, నాయకులు రొక్కం శేఖర్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, వెంకటరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించాలి

- దేప భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మహేశ్వరం అసెంబ్లీ అభ్యర్థిత్వంపై పునరాలోచన చేయాలని నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి కోరారు. ఆర్‌కేపురం స్వాగత్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏండ్ల నుండి నియోజకవర్గంలో పార్టీని భుజాలపై మోస్తున్న తనలాంటి వారిని కాకుండా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు అనే నేపంతో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ఇవ్వడం ఏంటని అధిష్టానాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గంలో తనతోపాటు టికెట్ ఆశించిన నేతలలో ఎవరికి కేటాయించినా పార్టీని గెలిపించుకునే వాళ్లమన్నారు. నియోజకవర్గంలో 90 శాతం కార్యకర్తలు తనకే టికెట్ కేటాయించాలని కోరుతున్నారని చెప్పారు. ఇప్పటికీ సమయం మించిపోలేదని, అధిష్టానం పునరాలోచించాలని కోరారు. లేనిపక్షంలో పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేశ్ నేత, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, ధనరాజ్, బొక్క భూపాల్ రెడ్డి, రమేష్, హైటెక్ రాము, మురళీ (చిన్న), ప్రవీణ్, ప్రసాద్, చౌకీ సుమన్, శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, రవి, హబీబ్, అక్బర్, కళ్యాణ్ యాదవ్, పెద్దపూర సైదులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

సాగర్ హైవేపై వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ హైవేపై ఆదివారం వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి నేతృత్వంలో ఎస్ఐలు, సిబ్బంది ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పీఎస్ పరిధిలో పలుచోట్ల మూడు టీంలుగా ఏర్పడి వాహనాల తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. తనిఖీల్లో భాగంగా గతంలో పట్టుబడిన నగదును కలెక్టర్‌కు అందజేసినట్లు తెలిపారు. ప్రజలు వాహనాల్లో అధిక నగదుతో ప్రయాణించేటప్పుడు దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను వెంటబెట్టుకోవాలని సూచించారు. లేకుంటే నగదును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు మాధవరెడ్డి, జగన్, పరమేష్, రవి, నర్సింగ్ రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు

- ఖరారు కానీ బీజేపీ అభ్యర్థి..
అయోమయంలో కార్యకర్తలు

నవతెలంగాణ - నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికల సమరం మొదలైంది.. బీఆర్ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డిని ప్రకటించింది. దీంతో ఆయన నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో జరుగుతున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఆయన నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, కేసీఆర్ నాయకత్వంలో అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. మరోసారి నన్ను ఆశీర్వదించి..ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపితే మరింత అభివృద్ధి చేస్తానని హామీలు కూడా ఇస్తున్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీలో నే ఉంటూ సుధీర్ రెడ్డికి దూరంగా ఉన్న కొంత మంది మాజీ కార్పొరేటర్లను, ద్వితీయ శ్రేణి నాయకులను కూడా కలుపుకొని తన గెలుపు కోసం కృషి చేస్తున్నారని తెలిసింది. దీంతో ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల కంటే బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతుందని చెప్పవచ్చు.

కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించే వారి సంఖ్య అధికంగా ఉండడంతో అధిష్టానం మొదటి జాబితాలో ఎల్బీనగర్ నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించకుండా రెండో జాబితాలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను ప్రకటించారు. దీంతో మధు యాష్కీ గౌడ్ నియోజకవర్గంలో శనివారం నుండి ప్రచారాన్ని ప్రారంభించారు.

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎంతో దూకుడుగా ఉన్న బీజేపీ ఎన్నికల సమయం సమీపిస్తున్నా నేటికీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో కొంత నిరుత్సాహం నిండుకుపోయింది. ఒకవైపు బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకుపోతుంటే.. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రారంభించగా..బీజేపీ పార్టీ అభ్యర్థినే ప్రకటించకపోవడంతో రంగంలో ఎవరుంటారో, ఎవరికి టికెట్ దక్కుతుందో, ఎవరు వైపు ఉండి చేయాలనో అర్థం కాక ఆ పార్టీ కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. అదే కాకుండా నియోజకవర్గంలో ఇంత వరకు పార్టీ కోసం పని చేసిన నాయకులకు పార్టీ టికెట్ దక్కకపోతే బీజేపీ పార్టీని వీడేందుకు ఆ నాయకుల వర్గీయులు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.



బీఫామ్ వచ్చే వరకూ పోరాటం చేస్తా

- తుదిశ్వాస విడిచే వరకూ కాంగ్రెస్‌లోనే ఉంటా..
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు బీఫామ్ వచ్చే వరకూ పోరాటం చేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలతో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక కోసం బాలాపూర్ చౌరస్తాలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచన చేయాలని కోరారు. దాదాపుగా 20 ఏండ్లుగా ప్రజా క్షేత్రంలో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నానని చెప్పారు.

నియోజకవర్గాల్లో గెలిచే నాయకులకు టికెట్ ఇవ్వకుండా కొత్త వారికి ఇవ్వడంతో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సహకారం ఉన్నంత వరకూ బీ ఫామ్ కోసం పోరాటం చేసి, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పారు. అంతేకాదు ప్రాణం ఉన్నంత వరకూ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని, పార్టీ మారే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

నవతెలంగాణ - సంతోష్ నగర్



బాలిక అదృశ్యమైన ఘటన మాదన్నపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ జిల్లా యాకుత్‌పురా నియోజకవర్గం కుర్మాగూడ డివిజన్ మాదన్నపేట్ పరిధిలోని బాగ్ ఈ జహరాకు చెందిన అయేషా ఫాతిమా వృత్తిరీత్యా బ్యూటీషియన్. ఈనెల 26న ఇంటి నుండి పురాని హవేలీకి చెందిన తన స్నేహితురాలు ఇంటికి వెళ్ళింది. ఇప్పటికీ తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. తెలిసిన వారికి ఫోన్‌లో ఆరా తీసినా ఫలితం లేకపోయింది. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి హత్య కేసులో ముగ్గురు అరెస్ట్



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఈది బజార్ గౌసియా మసీదు వద్ద రెండు రోజుల క్రితం ఓ యువకుడిని హత్య చేసిన కేసులో టాస్క్ ఫోర్స్, సంతోష్ నగర్ పోలీస్ లు ముగ్గురి నిందితులను ఆదివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి మూడు ఫోన్లు, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ లో దక్షిణ తూర్పు మండలం డీసీపీ బిరుదురాజు రోహిత్ రాజు, ఏసీపీ మహమ్మద్ గౌస్‌లు వివరాలు వెల్లడించారు. ఈదెబకార్‌లో మహమ్మద్ ఘని ఖురేషి మాంసం దుకాణం నిర్వహిస్తున్నాడు. ఆయన కుమారుడు నవీద్ ఖురేషి సహాయకారిగా ఉండేవాడు. నిందితుడు మహమ్మద్ మోయిజ్, హత్యకు గురైన యువకుడు వీరిద్దరు బంధువులు.. గతంలో వీరిద్దరు శాలి బండ ఠాణా పరిధిలో ఓ హత్య కేసులో నిందితులు.. అదే కేసులో అరెస్ట్ అయి జైలుకెళ్లారు. కొన్ని రోజుల క్రితం బెయిల్ పై బయటికొచ్చారు. ఈ కేసుపైనే ఇద్దరు తరచూ గొడవపడేవారు. నవీద్ ఖురేషి తన స్నేహితుడు మన్సూర్‌తో కలిసి నాలుగు రోజుల కిందట మహమ్మద్ మోయిన్ ను త్వరలోనే చంపేస్తానని బెదిరించారు. దీంతో మోయిన్ నవీద్ ఖురేషిని చంపాలనుకున్నాడు. అందుకోసం మహమ్మద్ ఇస్మాయిల్ రూ.50వేలు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో మహమ్మద్ మోయిన్.. నవీద్ ఖురేషిని అంతమొందించేందుకు ప్రణాళిక రచించి ఈ నెల 26న ఉదయం తన ఇంటి నుంచి కత్తితో బయలు దేరాడు. మార్గ మధ్యలో మహమ్మద్ ఇస్మాయిల్‌ను కలిసి విషయం తెలిపాడు. అక్కడ యువకుడు మరో పదునైన కత్తి ఇచ్చాడు. ఇద్దరు కలిసి మాంసం దుకాణం వరకు వెళ్లారు. వారికి మరో స్నేహితుడు సయ్యద్ సయిస్ దుకాణంలో ఖురేషి ఒంటరిగా ఉన్నట్లు సమాచారాన్ని అందించాడు. ముగ్గురు కలిసి దుకాణానికి వెళ్లగా మోయిజ్.. ఖురేషిని కత్తితో పొడిచి పారిపోయాడు. వెంటనే మిగిలిన ఇద్దరు కూడా పరారయ్యారు. శనివారం వారు ఎంజీబీఎస్ బస్టాండులో ఉండగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ కేసును చేధించిన సీఐ శివ చంద్ర, డీఐ జగన్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ పోర్స్ అదనపు డీసీపీ నరసింహారావు, సీఐలను ఉన్నతాధికారులు ప్రశంసించారు.

'ఫెమి 9 హైదరాబాద్ 2023' ప్రారంభం



నవతెలంగాణ - నాగోల్

ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లకిడికపూల్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో ఫెమి 9, రేడియంట్ హైదరాబాద్ 2023 మిస్సెస్ మరియు మిస్టర్ కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

'వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి'

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్‌సిహెచ్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనేత్రాలయ ఐ ఆసుపత్రి సౌజన్యంతో ఎల్ సి హెచ్ కాలనీ పార్క్ కమిటీ హాల్లో కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తరచుగా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.వి బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి సూర్యం, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సలహాదారుడు చెప్పాలా వెంకటేశం, డాక్టర్ ఆకాంక్ష, మార్కెటింగ్ మేనేజర్ రాము, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



'ఎన్నికల్లో బూత్ కమిటీ కోఆర్డినేటర్లు, సభ్యులదే కీలక పాత్ర'

(మొదటి పేజీ తరువాయి)

బూత్ కమిటీ సభ్యులందరూ పనిచేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని లక్ష మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఏది ఏమైనా మూడోసారి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం రావడం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఎవరూ అడ్డుకోలేరని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గజ్జల సుష్మ మధుసూదన్ రెడ్డి,ముద్రబోయిన శ్రీనివాసరావు,కొప్పుల విఠల్ రెడ్డి,సామ తిరుమల రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,జిన్నారం విఠల్ రెడ్డి,పద్మ శ్రీనివాస్ నాయక్,సంగీత ప్రశాంత్ గౌడ్, సాగర్ రెడ్డి,భవాని ప్రవీణ్ కుమార్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మెన్ నల్ల.రఘుమరెడ్డి,పలు డివిజన్ల అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,చింతల రవి కుమార్,చెన్నగొని శ్రీధర్ గౌడ్,శ్రీశైలం యాదవ్,సత్యంచారి,లింగాల రాహుల్ గౌడ్,తోట మహేష్ యాదవ్,రాజిరెడ్డి,చిరంజీవి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం



• మలక్‌పేట్ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అక్బర్

నవతెలంగాణ - సంతోష్ నగర్

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీమ్‌లతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్ళతో పెకిలిస్తామని మలక్‌పేట్ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, హైదరాబాద్ నగరం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. అవినీతి, బంధుప్రీతి, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గం అడ్డాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త క్రమశిక్షణ గల సైనికునిగా పనిచేసి, మలక్‌పేట్‌లో గెలిచి అధిష్టానానికి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. అనంతరం షేక్ అక్బర్‌ను నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, నాయకులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, బాబు శ్రీనివాస్, మదన్ బాబు జఫర్ ఇక్బాల్, శ్రీనివాస్ రెడ్డి, గంట్లల కృష్ణ, మహేష్, చక్రపాణి, కిషన్ సింగ్, రాహుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబం తప్ప
ఏ వర్గమూ సంతోషంగా లేదు

- బీఆర్ఎస్ ప్రభుత్వం నిజాం సర్కార్ కంటే ఎక్కువ
- కాంగ్రెస్ కుటుంబ పార్టీ
- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్
- శామిర్‌పేటలో బీజేపీ గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబం తప్ప, ఏ వర్గమూ సంతోషంగా లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో తాను గెలుపొందితే న్యాయం, ధర్మం, ప్రజాస్వామ్యం గెలిచినట్టే అన్నారు. గజ్వేల్‌లో ఎవరు గెలిస్తే వారిది ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అని సెంటిమెంట్ ఉందని, బీజేపీ గెలవాలి, ఆ పరంపర కొనసాగాలని ఆశిస్తున్నట్టు చెప్పారు. శామిర్‌పేటలోని తన నివాసంలో బీజేపీ గజ్వేల్ నియోజకవర్గం ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఈటల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గజ్వేల్‌లో కండువా వేసుకోని బీజేపీ కార్యకర్తలు అనేక మంది తనకు అండగా ఉంటారని చెప్పారు. గజ్వేల్‌లో అవసరం లేకున్నా గుంజుకున్న వ్యవసాయ భూములన్నీ వాపస్ ఇస్తాం అన్నారు. భూములు ఇచ్చిన వారికి ఇవ్వాల్సిన బకాయిలు అన్నీ అందిస్తామని చెప్పారు. గజ్వేల్‌లో బీజేపీ నాయకులను ప్రలోభపెట్టే ప్రయత్నం చేస్తారని, వినకపోతే హెచ్చరికలు జారీ చేస్తారని, అదీ వినకపోతే ప్రత్యక్షంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తారనీ, వీటన్నిటినీ తట్టుకునేందుకు మానసికంగా సిద్ధంగా ఉండాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ తక్కువ సమయంలో తాను ఇంటింటికీ వెళ్లే అవకాశం లేదని, కార్యకర్తలుగా రోజూ మీరే ఆ పని చేయాలని సూచించారు.

ప్రతీ మూడు రోజులకోసారి గ్రామంలో ఊరేగింపు చేయాలని, బయటి నుంచి వచ్చే నాయకులతో కార్యక్రమాలు చేయాలని, తాను కూడా అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని చెప్పారు. గజ్వేల్‌లో తాను పోటీ చేయడంతో సర్పంచ్, ఎంపీటీసీలకు గౌరవం పెరిగిందన్నారు. అందరికీ పైసలు అందాయని, తాను ఇక్కడికి రాకపోయి ఉంటే ఈ పైసలు వచ్చేవా..? అని, ఇది వారికి.. ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పండి అని సూచించారు. సీఎం కేసీఆర్ నిజాం సర్కార్ కంటే ఎక్కువ హుకుం జారీ చేసి, దౌర్జన్యంతో అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నారన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అన్నీ హుకుంలే ఉంటాయని, దీన్ని నిలువరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బతికి ఉన్నంత వరకు వారి కుటుంబ సభ్యులే పార్టీ అధ్యక్షులుగా ఉంటారని,వారే ముఖ్యమంత్రులుగా ఉంటారు తప్ప వేరే వారికి అవకాశం ఇవ్వరన్నారు. కాంగ్రెస్ కుటుంబ పార్టీ అని, నెహ్రూ నుంచి రాహుల్ వరకు కుటుంబ సభ్యులే పార్టీని నడిపిస్తున్నారని గుర్తు చేశారు.

నాయకుడు అంటే అందరివాడిగా ఉంటేనే గొప్ప నాయకుడు అవుతారని చెప్పారు. ప్రతి కార్యకర్త పార్టీ జెండాకు ఓనరే అని, కార్యకర్తలే పార్టీకి బలంఅని, ఎంత ఇబ్బంది వచ్చినా కార్యకర్తలు రాజీ పడరనీ, బరిగీసి కొట్లాడుతారని చెప్పారు. ఎమ్మెల్యే పదవి అమ్మ, అయ్య ఇచ్చేది కాదని, ప్రజలు ఆత్మను ఆవిష్కరించి పెట్టిన భిక్ష అన్నారు. ఆశా వర్కర్స్, గ్రామ కార్యదర్శి, వీర్ఏ, వీఆర్ఓ, సుంకరి, మున్సిపల్ కార్మికులు, వీఓఏ లు, ఆర్టీసీ కార్మికులు ఎంత ఇబ్బంది పడ్డారో వారు మర్చిపోరన్నారు. సమ్మె చేస్తే బెదిరించి విరమింపజేశారు తప్పితే వారి డిమాండ్స్ నెరవర్చలేదన్నారు. వారందరూ ప్రతీకారం తీర్చుకుంటారని హెచ్చరించారు. 39 మంది ఆర్టీసీ కార్మికులు చనిపోయినా కనికరించలేదన్నారు. మోకాళ్ళ మీద కూర్చుని వేడుకున్నా చలించలేదన్నారు. సీఎం కేసీఆర్‌కి ఓటు వేసిన పాపానికి గజ్వేల్‌లో 30 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారంతా శపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

'అభివృద్ధి చేశాను ఆదరించండి'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి, గెలిపించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 13వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీ లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మహేశ్వరం సీటు కోసం ప్రతిపక్ష పార్టీలు ఢిల్లీలో చర్చిస్తున్నారంటేనే మన కార్యకర్తలు, నాయకుల బలం ఎంత ఉందో తెలుస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి కేసీఆర్ ప్రభుత్వం ద్వారా పార్టీలకతీతంగా లబ్ది చేకూరిందన్నారు. 30 రోజులు నా కోసం పని చేయండి.. ఆ తర్వాత మీ కోసం ఐదేళ్లు పనిచేస్తానని హామీ ఇచ్చారు. రైతు భీమా లాగా 93 లక్షల మందికి భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. మహిళలకు ప్రతి నెల రు.3వేల సహాయం అందించనున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో మీరే అభ్యర్థులుగా ప్రజల్లోకి వెళ్లి, కారు గుర్తుకే ఓటేయ్యాలని ప్రజలను కోరాలని కార్యకర్తలకు సూచించారు.

పార్టీలో చేరిన నరసింహ మాట్లాడుతూ బాలాజీ నగర్ అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి గతంలో ఎంతో చేశారని గుర్తుచేశారు. బాలాజీ నగర్ మొత్తం సబితా ఇంద్రా రెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతూ, రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. వడ్డెర సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదన్నారు. సబితా ఇంద్రారెడ్డి మా సమస్యలను పరిష్కరించి, మాకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారన్నారు. వడ్డెర సంఘం పూర్తిగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నాయకులు కాట్రావత్ నరసింహ, నర్సింగ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు నాగేష్, బాణావత్ మోతిలాల్, అంగోజి శ్రీను, ఎం లక్ష్మణ్, ఏం శంకర్, కిరణ్‌లు పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె ఖలీల్ పాషా, మాజీ కౌన్సిలర్ దండు గణేష్, పోరెడ్డి వెంకటరెడ్డి, బొర్ర మాధవరెడ్డి, బుజ్జి, బాలు నాయక్, మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ రఫీక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డిని మంత్రి పొగడడం సిగ్గుచేటు

- మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు కబ్జా, అక్రమ వసూళ్లదారులు
- కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం అభ్యర్థి మధుయాష్కి గౌడ్

నవతెలంగాణ - వనస్థలిపురం

కాంగ్రెస్ పార్టీలో గెలిచి, అక్రమ సంపాదన కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే దేవిరెడ్డిని మంత్రి కేటీఆర్ పొగడడం సిగ్గుచేటని ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. వనస్థలిపురం పార్టీ ఆఫీసులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిలు కబ్జా, అక్రమ వసూళ్లదారులని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఏం మాత్రం పోరాటం చేయకుండా తప్ప తాగి సొమ్మసిల్లిపోయే కేసీఆర్ తెలంగాణ గురించి ఏం సాధించాడో నాకు మాత్రం తెలియట్లేదు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్న తరుణంలో కేటీఆర్ అమెరికాలో ఏం చేస్తున్నాడు?, ఇక్కడ చెల్లెలు లిక్కర్ కేసులు, మీ చరిత్రను బయట పెడితే ఏమవుతారో తెలుసుకోవాలని హెచ్చరించారు. స్థానికత్వం స్థానికత్వం అని ప్రశ్నించడం కాదు.. స్థానిక ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి స్థానికుడా?, హయత్ నగర్‌లో పుట్టి పెరిగిన నేను ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్ని వాడలు, ఎన్ని కాలనీలు ఉన్నాయో చెప్పగలనని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పన్ను కట్టి స్థానికంగా నివసిస్తున్న ప్రతి ఒక్కరూ స్థానికులేనన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కేసీఆర్ పాత్ర ఎంత అని ప్రశ్నించారు. గత ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను తానే ప్రవేశపెట్టినట్లు చెప్పుకుంటూ డప్పులు కొట్టుకునే సంస్కృతి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అని గుర్తు చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ఏర్పడుతుందని,



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరచడమే ధ్యేయంగా రాహుల్ గాంధీ ముందుకు సాగుతున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లు సంస్కారం లేని వ్యక్తులు అని విమర్శించారు. కేటీఆర్ నోరు అదుపులోకి పెట్టుకుని, నీ స్థాయికి తగ్గ మాటలు మాట్లాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మకుటం సదాశివ, శేఖర్, యోగేశ్వర్, సామా మహేశ్వర్ రెడ్డి, సుజాత రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

13

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ ఆధ్వర్యంలో 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు చందు ముదిరాజ్, వారి మిత్రబృందం 200 మంది,128 డివిజన్ వివేకానంద నగర్ వాసులు షేక్ షఫీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 128 డివిజన్ రొడా మేస్త్రి నగర్ ఏలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ ఆధ్వర్యంలో మైనార్టీ మహిళలు సహా 125 డివిజన్ శ్రీరామ్ నగర్ రాయల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో 150 మంది యువకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ లకు ఆకర్షితులు అయి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని... పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- **కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**

నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఆదివారం మిర్జాలగూడలోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో అరుంధతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు పి.వి సత్యనారాయణ, కార్యదర్శి బయలు అనిల్ కుమార్, స్థానిక నాయకులు బిక్షపతి, మల్లేష్ ముదిరాజ్ , ముదిరాజ్ యాదవ్, సిద్ధిరాములు నాగేష్ గౌడ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గెలుపు కోసం కార్పొరేటర్ ప్రచారం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కోయ బస్తీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి, స్థానిక నాయకులతో కలిసి ఆదివారం మూడవ రోజు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్, పాముల బస్తీ, సిక్కుల బస్తీ, వడ్డెర బస్తీ, ఎస్సీ కాలనీలో ఇంటికి తిరుగుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులు ఇంటింటికి తిరిగి ఓటర్లకు వివరిస్తూ మరోసారి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కృష్ణారావును భారీ మెజార్టీతోని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రే లావణ్య, మక్కల నర్సింగరావు, ఇజాజ్, ఇర్ఫాన్, హరినాథ్, లలిత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీంసాయి నోటిని అదుపులో పెట్టుకోవాలి



- **మైనంపల్లిని విమర్శించే స్థాయి నీకులేదు**
- **కపిల్, మేకల శ్రీనివాస్ యాదవ్**

నవతెలంగాణ-మల్కాజిగిరి/ నేరేడ్‌మెట్

టీంసాయి తన నోటిని అదుపులో పెట్టుకోవాలని కపిల్, మేకల ఎస్.ఆర్ ప్రసాద్, మేకల శ్రీనివాస్ యాదవ్‌లు సూచించారు. శుక్రవారం అల్వాల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండించారు. జాతీయ పార్టీని అడ్డం పెట్టుకొని నువ్వు చేస్తున్న అక్రమ దందాలు తెలుసు అన్నారు. మైనంపల్లిని ఆయన కుటుంబాన్ని విమర్శించే స్థాయి నీకులేదని మండి పడ్డారు. ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మధుర నగర్‌లో కపిల్ నివాసంలో మేకల ఎస్.ఆర్ ప్రసాద్, మేకల శ్రీనివాస్ యాదవ్‌లు విలేకరుల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీం సాయి అల్వాల్ పిఎస్‌లో లేని పోనివన్ని చేపి తమపై బురద చల్లడం అమానుషమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని తెలిపారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నరెడ్డి, టిక్కం, అర్వ రాజు, ప్రభవాతి, యాదగిరి, సాయి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్దపీట



కార్పొరేటర్లు ఆగం రాజు, సురేష్ రెడ్డి, మేకల వెంకటేష్, గాజుల సుజాత, ముదిరాజ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ పరిధిలో కావ్య అవెన్యూ ,సాయి అనురాగ్ కాలనీ,సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి,రేణుక ఎల్లమ్మ కాలనీ,నందనవనం కాలనీ, శ్రీ హెూమ్స్‌లో ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి, అదే విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు, రాబోయే ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన సంక్షేమాభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు ఉంటానని తెలియజేశారు. ఈ సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,

అభివృద్ధిని చూసి మాధవరంకు హ్యాట్రిక్ విజయాన్ని అందించండి..



- **కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి నేతృత్వంలో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధిని చూసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలను అభ్యర్థించారు. డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని డివిజన్ పరధిలోని గీతా నగర్, నవజీవన్ నగర్‌లో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కృష్ణారావు సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన దళితబంధు, బీసీ, మైనార్టీ వర్గాలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గత తొమ్మిది న్నరేండ్లుగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పిస్తూ మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు ఏం చేయబోతున్నామో వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హ్యాపీ హైదరాబాద్ కార్యక్రమం



- **ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ/కూకట్‌పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఎస్కెఎన్ఆర్ గార్డెన్ లో ఆదివారం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హ్యాపీ హైదరాబాద్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాదులో నివసించడానికి వచ్చిన ప్రజలు వారి వారి అభిప్రాయాలు పంచుకున్నారు. గతంలో హైదరాబాద్... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ ఏ విధంగా ఉంది అనేది ఈ కార్యక్రమంలో సభ్యులు తెలియజేశారు. నేడు హైదరాబాద్ మహానగరం శాంతి భద్రతల విషయంలో కానీ ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో అన్ని విధాలుగా సురక్షితంగా ఉందని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, చిరు వ్యాపారులు, గృహిణులు, వివిధ అసోసియేషన్ సభ్యులు హాజరై తమ మనోభావాలు పంచుకున్నారు.

దుర్గామాత ఒడి బియ్యం అన్నదానం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి ,మగ్దూంనగర్ లో ఆదివారం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మవారి ఒడిబియ్యం అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమాత దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమిటీ సభ్యులు ఎం.శంకర్, నిలిగొండ లక్ష్మణ్, వినోద్ కుమార్, అంజి బాబు, శ్రీనివాస్ నాయి, బీఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలి



- **మర్రి రాజ శేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం నవంబర్ 1 వ తేదీన మల్కాజిగిరి నియోజక వర్గం కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజ శేఖర్ రెడ్డి కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి, తన్నీరు హరీశ్ రావు ముఖ్య అతిథిగా హజరు కానున్నారని ఆయన తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలనే పలు విషయాలపై ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నా రు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని మర్రి తెలిపారు. ఈ సమావేశంలో ఎంబీసీ చైర్మెన్ నంది కంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

74వ వారం మహనీయుల జ్ఞానమాల కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు 74వ వారం జ్ఞానమాల టీం సభ్యులు పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టికల్ 21 వ్యక్తి స్వేచ్ఛా, జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఏ వ్యక్తి అయినా మరో వ్యక్తి స్వేచ్ఛను హరించరాదని తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో దళితులకు, గిరిజనులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. నేడు ఎవరైనా ప్రశ్నిస్తే వాళ్లను పోలీసులు కొట్టి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ప్రోద్భలంతో 75 ఏండ్ల స్వాతంత్ర దేశంలో నేటికీ అరాచకాలు తగ్గలేదన్నారు. న్యాయ స్థానాలను ఆశ్రయించే శక్తి ఆర్థిక స్థోమత దళిత, గిరిజనులకు లేదని వాపోయారు. కార్యక్రమంలో జమ్మిగడ్డ జ్ఞానమాల టీం. ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు రహీం, జ్ఞానమాల టీం సభ్యులు నరసింహ చారి, దయానంద్, నరేందర్ రావు నాగేష్, జమ్మిగడ్డ యూత్ ప్రవీణ్, శివ, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కారు జోరును తట్టుకోలేరు



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ కారు జోరుకు తట్టుకునే శక్తి ఏ పార్టీకి లేదని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేస్తూ, బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంచుతూ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కేపి. వివేకానంద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీ ,కాంగ్రెస్ ఆయా పార్టీలకు ప్రజలు గుర్తుకొస్తారని చేసేదానికి, చెప్పేదానికి పొంతన ఉండదని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రావుల పృధ్వి డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ పాషా, ఉపాధ్యక్షులు సింగారం మల్లేష్, నాయకులు సాయిబాబా, మసూద్ నయీమ్ ,అజయ్ గుప్తా, మామి, ఆసిఫ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మల్కాజిగిరి అభివృద్ధి సాధ్యం



- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సమగ్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం ఆయన నేరేడ్‌మేట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ శైలి గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమావేశానికి హజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మల్కాజిగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాబోయే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికే మీ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి మరో సారి మోసపోవద్దని ఆయన ప్రజలకు సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రాగానే ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, రఘు ప్రసాద్, చెన్నారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేస్తామనడం శుభసూచకం అని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ నాయకులందరూ కూడ ఏకతాటిపై నిలిచి కేసీఆర్ మోసాలను ఎండ గడుతూ బీజేపీ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, జిల్లా ఓబీసీ మోర్చ నాయకుడు మహేష్, బీజేపీ సీనియర్ నాయకులు శాస్త్రి, డివిజన్ నాయకులు ఈ.సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ- కూకట్‌పల్లి

వివేకానంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

- ఆనంద్ నగర్ కాలనీ వాసులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ ఆనంద్ నగర్ కాలనీలో సంక్షేమ సంఘం వారు సమావేశం ఏర్పాటు చేశారు. తమ కాలనీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్‌కి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అభివృద్ధికి సహకరిస్తూ సంక్షేమ పథకాలను కాలనీ వాసులకు అందరికి అందించడానికి కృషి చేస్తునందుకు గాను కాలనీ వాసులు అందరం సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ముచ్చటగా మూడవ సారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అదే కాలనీకి చెందిన 50 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు రాజు కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కాప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బి వెంకటయ్య, జి పవన్, మహిపాల్ గౌడ్, సి.ఎహ్ విజయ్ కుమార్, ఏ. రవి కుమార్, తదితరులు వున్నారు. ఆనంద్ నగర్ కాలనీ వాసులు :



ప్రెసిడెంట్ ఎస్ నారాయణ రావు, బి మొగులయ్య, ఎస్ రమేష్, ఎస్ నర్సిములు గౌడ్, వీ రమేష్, డి మల్లేష్ యాదవ్, జె శ్రీనివాస్ గౌడ్, ఏ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మెన్ మన్నే రాజు, మాజీ కౌన్సిలర్ బోబ్బా రంగ రావు, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ శివాజీ, పెద్ద వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

- కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం కేపీహెచ్‌బీ 15వ ఫేజ్ లో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కొత్తగా సూట్ కేసులతో, పారాషఉట్లతో రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేయడం లేదని, 20 ఏండ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. 2009లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గంతో అనుబంధం ఉందని చెప్పారు. 8 ఏండ్లుగా బీఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెూదాలో పనిచేసి ఆ పార్టీకి సేవలందించినట్లు తెలిపారు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడానికి నిర్ణయించుకుని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బండి రమేష్ తెలిపారు. వెంగళరావులు పార్టీ కోసం కష్టపడ్డారని, వారు కూడా పార్టీ టికెట్ ఆశింశారని వారి బాధను తాను అర్థం చేసుకుంటాననన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేక ఎజెండాతో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వారి మద్దతు కూడగడతానన్నారు. అనంతరం టిపిసీసీ అధికార ప్రతినిధి, నియోజ



కవర్గం ఇన్‌చార్జి సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి క్యాడర్, ప్రతి చోట కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు ఉన్నారని, వీరంతా పార్టీ పిలుపు మేరకు బండి రమేష్ గెలుపుకోసం పనిచేస్తామని చెప్పారు. తమలో చాలా మంది పార్టీ టికెట్ ఆశించామని, సామాజిక సమీకరణలో భాగంగా పార్టీ బండిరమేష్కు అవకాశం కల్పించిందని, పిసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని స్థాయిల నాయకులంతా కలిసి ఈ ఎన్నికల్లో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుష్పారెడ్డి, నాగిరెడ్డి, తూము వేణు, రమేష్, కృష్ణా రాజ్ పూత్, మేకల రమేష్, నాగవేణి పాల్గొన్నారు.

వివేకానంద్‌ని గెలిపించండి : కార్పొరేటర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ హామీల కరపత్రం పత్రి గడపగడపకి అందించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేపీ వివేకానందుని భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించాలని ఓటర్లను కార్పొరేటర్ కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మాట్లాడు తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతుం దని వివరించారు. పేదల అభివృద్ధికి కట్టుబడి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి అరుణ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూ ,ముస్లిం సోదరులు ఐక్యత చాటాలి



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హిందూ ముస్లిం సోదరులు ఐక్యత చాటాలని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. ఆదివారం గాజుల రామారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్(ఏ) ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన గ్యార్వీ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అందరి ఆశీర్వాదంతో రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు సాధించి మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో ముస్లిం సోదరులకు సముచిత స్థానం కల్పించేది బీఆర్ఎస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. అనంతరం కార్పొరేటర్ గ్యార్వి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ పాషా, ఉపాధ్యక్షులు సింగారం మల్లేష్, బస్తీ పెద్దలు జమీర్, మహేష్, రమణయ్య, జాఫర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటును మ్యానిఫెస్టోలో చేర్చాలి

- ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సంక్షేమ ఫలాలు అందక అన్ని విధాలా నష్టపోతున్న రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం డిమాండ్ చేశారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎన్.సత్య నారాయణరెడ్డి భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కెవి ఆటో యూని యన్ కు చెందిన సుమారు వంద మంది ఆటో డ్రైవర్లు బి.వెంకటేశం, ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య, గౌరవ అధ్యక్షులు ఏ.బిక్షపతి యాదవ్ సమక్షంలో ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్‌లోచేరారు. వారికీ యూనియన్ సభ్యత్వం ఇచ్చి, కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ఆటోమీటర్ చార్జీలు పెంచక రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో, క్యాబ్ డ్రైవర్లను మోసం చేసిందని, అలాగే గత పది సంవత్సరాల నుండి ఇప్పటి వరకు నిరంతరంగా ఇంధన చార్జీలు పెంచుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రవాణా రంగ డ్రైవర్లను నిలువు దోపిడీ చేసిందని ఆరోపించారు.రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి లెక్కలేనన్ని ధర్నాలు, ప్రదర్శనలు, వినతి పత్రాలు అందజేసిన డ్రైవర్ల సమస్యలు పట్టిం చుకోకుండా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆయన మండిపడ్డారు. రవాణారంగకార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చే హామీ ఇస్తేనే ఆ పార్టీలకు ఓటు వేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు బి.కృష్ణ మూర్తి, యూనియన్ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటీ అధ్యక్షులుగా అబ్దుల్ ఘనీ, ప్రధాన కార్యదర్శిగా దాసరి భాస్కర్, ఉపాధ్యక్షులుగా ఎండి.ఖాలెద్, ఎండి.ఖాజా, ఎ.సత్యనారాయణ, కోశాధికారిగా ఎండి.ఇసముద్దీన్ ఎన్నికైయ్యారు.

మతోన్మాదాన్ని నిలువరించే చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మతోన్మాద, మనువాద ప్రభుత్వాలు ప్రజలను విడదీస్తూ, ప్రజల్లో మత విద్వేషాన్ని పెంచుతూ, రెచ్చగొడుతున్న ప్రస్తు త తరుణంలో అరసం ఆవశ్యకత మరింత ఉన్నదని అరసం రాష్ట్ర అధ్యక్షవర్గ సభ్యులు ప్రముఖ కథారచయిత, ఆం ధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ కాలువ మల్లయ్య, అరసం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆది వారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అరసం కార్యక్రమాలు ఎలా ఉండాలో దిశానిర్దేశం చేశారు జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ.ఈ సమావేశంలో ఇటీవల జరిగిన రాష్ట్ర మహాసభల కార్యక్రమాల్ని సమీ క్షించడం, సావనీర్ రూపకల్పన, మహబూబ్ నగర్‌లో త్వరలో కవిత్వంపై కార్యశాల నిర్వహించడం మొదలైన పలు అంశాలపై వివిధ కోణాల నుంచి చర్చించడం జరిగింది. ఈ సభకు డాక్టర్. పల్లేరు వీరస్వామి అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్ర మం లో డాక్టర్. రాపోలు సుదర్శన్, డాక్టర్. వి.వీరాచారి,నిధి, బొమ్మగాని నాగభూషణం, గులాబీల మల్లారెడ్డి, డి. కమలారెడ్డి, మద్దిలేటి, ఏలేశ్వరం వెంకటేశం, సోమశిల తిరుపాల్, సర్వజిత్, వై. లెనిన్, జి. చంద్రశేఖర్, మహెజబీన్, నారాయణ రెడ్డి, జి. చంద్రమోహన్ గౌడ్ పాల్గొన్నారు.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ సైనిక దాడుల్ని ఆపాలి



- సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్

నవతెలంగాణ-ముషీరాబాద్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ సైనికుల దాడులను ఆపాలని సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ తమ దేశ రక్షణ కోసం అలుపెరుగని పోరాటం సాగిస్తున్న పాలస్తీనా ప్రజా పోరాటానికి సం ఘీభావం ప్రకటిస్తూ విద్యానగర్‌లోని సీపీభవన్‌లో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యక్రమాన్ని నిర్వహిం చింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కే. గోవర్ధన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజల పో రాటానికి మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచం లో యుద్ధం ఉన్మాది అమెరికన్ సామ్రాజ్యవాద మద్దతుతో ఇజ్రా యిల్ జత్యాహంకార ప్రభుత్వ గాజా తరహా పాలస్తీనా భూభాగాలపై సాగిస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలన్నారు. ఎప్పటినుంచో పాలస్తినా దేశ రక్షణ కోసం సాగిస్తున్న పోరాటానికి మద్దతుగా నిలుస్తున్న భారత్ నేడు యూనోలో తటస్థ వైఖరి పాటించడం భారతదేశ విదేశాంగ విధానానికి వ్యతిరేకం అన్నారు.ఈ కార్యక్ర మంలో పార్టీ నగర నాయకులు జి. అనురాధ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎం. పరుశురాం, నగర అధ్యక్ష కార్యదక్షులు మంద నవీన్, పి. నాగరాజు, రాష్ట్ర నాయకులు రియాజ్, పీఓడబ్ల్యు నగర అధ్యక్షులు ఎం.సరళ, సీపీ భవన్ ఇన్‌ఛార్జి మల్లిక్, నగర నాయకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఇంటింటి ప్రచారం

- సికింద్రాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి పోచగారి నరేందర్

నవతెలంగాణ-ముషీరాబాద్



ఎన్నికల ప్రచారంలో ముషీరాబాద్ నియోజకవర్గం దోమలగూడలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా కవాడిగూడ డివిజన్ దోమలగూడలో ఉందాబాగ్‌బస్తీ, రోస్‌కాలనీ, అంబేద్కర్ కాలనీ పలు బస్తీలో సికింద్రాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి పోచగారి నరేందర్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్రను ప్రారంభించామని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని పోచగారి నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

బీసీ సీఎం అంటూ చెవిలో పువ్వు పెట్టిన బీజేపీ

- దళిత బహుజన జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తెలంగాణలో బీసీలకు సీఎం పదవి అంటూ చెవిలో పువ్వు పెట్టిన బీజేపీ దేశ ద్రో హుల పార్టీ అని దళిత బహు జన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. మోడీ, అమిత్ షా, నడ్డాల దోపిడీ తోడు దొంగల నాయకత్వంలో నడుస్తున్న మార్వాడీల పార్టీ బీజేపీ అని విమర్శిం చారు. వీరి ద్వారా మెజార్టీ దళిత బహుజన జాతుల భవిష్యత్తుకు అత్యంత ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలపై దాడులు చేస్తూ అణిచివేస్తున్న బీజేపీ పాలక రాష్ట్రాలు, అణగారిన జాతులను రాజకీయంగా వాడు కోవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఇందులో భాగంగానే తెలం గాణలో మెజార్టీ బీసీ వర్గానికి బీసీ సీఎం అంటూ మోసపూరితమైన భ్రమలోకి బీసీలను నెట్టుతున్నారని ఆరోపించారు. బీసీలకు చట్ట సభల్లో 50 శాతం వాటా కోసం బీసీలు ఉద్యమం చేస్తున్న మోడీ స్పందించ కుండా బీసీల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.కేంద్రంలో 99 శాతం పదవులు మార్వాడీ వర్గం అనుభవిస్తూ మెజార్టీ బీసీ జాతు లకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు సీఎం పదవి అంటూ ఆశ చూపి ఓట్లు రాబట్టడానికి బీజేపీ కేంద్ర నాయకత్వం రాజకీయంగా ఎత్తు గడ పాచిక వేసిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సమాజం రాజకీయంగా ఐక్యత సాధించడం ద్వారానే బీసీ జాతులకు సీఎం పదవి, పొలిటికల్ పవర్, రాజ్యాధికారం సాధిం చుకోవచ్చునని ఆయన సూచించారు.

ప్రతిపక్షాల మాయమాటలకు మోసపోవద్దు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు చేసే జిమ్మిక్కులు, మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఇంటింటి పాదయాత్ర నిర్వహించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తుందని అంబర్‌పేట నియోజకవర్గం లో రెండోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలకు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకువస్తారని, అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం ఏమీ చేయని పార్టీలు ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజల ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని రంగులతో వచ్చినా తెలంగాణలోని పేద ప్రజలంతా గులాబీ జెండా నీడనే కోరుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో గతంలో వారు చేసిందేమీ ఏమి లేదని అన్నారు. అనంతరం వివిధ పార్టీల చెందిన నాయకులు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, జాఫర్, రామారావు యాదవ్, మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి తదితర నాయకులు పాల్గొన్నారు.

మానవ వికాసానికి మార్గం బహుజన సాహిత్యం

- ప్రముఖ ప్రకృతి కవి జయరాజ్



నవతెలంగాణ-ముషీరాబాద్

బహుజన సాహిత్యం ద్వారానే మానవ వికాసం సాధ్యం అవుతోందని ప్రముఖ ప్రకృతి కవి, వాగ్గేయ కారులు జయరాజ్ అన్నారు. బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర 6వ మహాసభ బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు యంయం గౌతమ్ అధ్య క్షత వహించగా, అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గౌరవ అతిథిగా, ముఖ్య అతిథిగా జయరాజ్ హజరయ్యారు. నల్లా రాధాకృష్ణ మాట్లా డుతూ బహుజన సాహిత్యాన్ని దేశ వ్యాప్తంగా ప్రచారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పూలే, అంబేద్కర్, కాన్షీరామ్, కారల్ మార్క్స్ సిద్ధాంతాలను మరింత ప్రచారం చేస్తూ ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యవంతులు అయ్యేందుకు కృషి చేస్తున్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో అకాడమీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ యం విజయ లలిత, కర్నాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్ఎ వెంకమ్మ, తెలంగాణ నాయకులు నీరుడు కృష్ణ, యాస మల్లారెడ్డి, బాదె వెంకటేశం, తాళ్లపెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీసీ సీఎం ప్రకటన హర్షణీయం

బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్



నవతెలంగాణ-అంబర్‌పేట

కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రకటించిన తెలంగాణలో బీసీ సీఎం నిర్ణయం హర్షణీయమని బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా, ఐటీ నేషనల్ మెంబర్ పెరిక సురేష్ పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం కబంద హస్తాల్లో నుంచి తెలం గాణను కాపాడేసత్తాబీజేపీకి మాత్రమే ఉందన్నారు. తెలంగాణలో అధికా రంలోకి వస్తే బీసీని ముఖ్య మంత్రిని చేస్తామని అమిత్‌షా ప్రకటనను స్వాగతిస్తున్నా మని తెలి పారు. పెరిక సామాజిక వర్గానికి రెండు సీట్లు ఇచ్చిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. పాయల్ శంకర్, రామగుండంలో సంధ్యారాణికి టికెట్‌లు ఇచ్చి బీజేపీ పెరిక సమాజిక వర్గానికి పెద్ద పీఠ వేసి ందని గుర్తు చేశారు. పెరిక సామాజిక వర్గం బీజేపీకి మద్దతుగా నిలువాల్సిన అవసరం ఉందని పెరిక సురేష్ వెల్లడించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
16
హైదరాబాద్
సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించిన ఉద్యమకారులకు

ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

- సంక్షేమ బోర్డు అంశాన్ని మ్యానిఫెస్టోలో చేర్చాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించిన ఉద్య మకారులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలనే అం శాన్ని అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యాని ఫెస్టోలో చేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మె న్ డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ సమావేశం బాగ్‌లిం గంపల్లి సుందరయ్య విజ్ఞాన కేం ద్రంలో ఆదివారం జరి గింది. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీని వాస్ మాట్లా డుతూ తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెలా పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో 20 శాతం కోటా కల్పించాలని కోరారు. ఉద్యమకారుల సహ కారంతో రాష్ట్రాన్ని సాధించిన తర్వాత అధికారంలోకి వచ్చి న కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమ కార్ములు గురించి అసలేమాత్రం ప్రస్తావించకపోవడం దుర్మార్గమైం దన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ 250 గజాల స్థలం ఇస్తా మని రూ. 25 వేల పెన్షన్ ఇస్తామని ప్రక టించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ



మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఉద్యమకారులను విస్మరించే పార్టీలకు తగిన బుద్ధి చెబుతా మన్నారు. అనం తరం నూతనంగా ఏర్పాటు చేసిన స్టీరిం గ్ కమిటీకి చైర్మెన్ గా డాక్టర్ కెవి కృష్ణారావు, రాష్ట్ర కన్వీనర్ ఎటోళ్ల సురేందర్ రెడ్డి, మహిళా కన్వీనర్ పోతు జ్యోతి రెడ్డి, దక్షిణ తెలంగాణ కన్వీనర్‌గా అంబీపురం వెంకటేష్ గౌడ్, ఉత్తర తెలంగాణ కన్వీనర్‌గా గుండేటి ఐలయ్య యాదవ్, కోచైర్మన్‌గా నారాయణ సింగ్, కుమారస్వామి, చాంద్ పాషా, రాష్ట్ర కోఆర్డినేటర్ మోకాటి రాంబాబు, జంగా సుద ర్శన్ తదితరులు ఎన్నికయ్యారు.

రజకులకు అన్ని రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించాలి



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

రజకులకు అన్ని రాజకీయ పార్టీలు ఐదు టికెట్లు కేటాయించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమా ండ్ చేశారు. ఆదివారం కాచిగూడ అభినందన్ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య జాతీయ బీసీ సంక్షేమ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంక్ అనే చూస్తున్నాయని వారికి మాత్రం సీట్లు ఇవ్వడం లేదని బీసీలపై చిన్నచూపు చూసే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రె జం ర్దన్, కోశాధికారి కే. నిరంజన్ కన్వీనర్ నాగిళ్ళ యాదగిరి. నందగోపాల్, ఉదయ్ , చంద్రశేఖర్, శంకర్ , మహేష్, అనిల్, రమేష్, శ్రీనివాస్,శ్రీను, స్వామి రమేష్ పాల్గొన్నారు.

ప్రశ్నించడమే గొప్ప చైతన్యం



- టీఎస్‌పీఎస్సి మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ కోదండరాం
- ఉన్నత విద్యా, మండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి
- ఉత్తర తెలంగాణ కవిత్వం రౌద్రం పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రశ్నించడమే గొప్ప చైతన్యం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ కవి, ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచిం చిన రౌద్రం ఉత్తర తెలంగాణ కవిత్వం పుస్తకావిష్కరణ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆది వారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యా, మండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి, టీఎస్‌పీఎస్సి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ కోదండరాం, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ప్రముఖ కవి డాక్టర్ పసునూరి రవీందర్ హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలోనే ఎలాంటి తెలం గాణ ఏర్పాటుకు ఉద్యమించాలనే విషయంపై చర్చ లు జరిగినట్టు తెలిపారు. ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలం గాణ అంటూ వేర్వేరుగా మాట్లాడటం కంటే ప్రస్తుతం ఉన్న భౌగోళిక తెలంగాణను సామాజీకీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలపై తెలంగాణ పునః నిర్మాణం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో మేధావులకు ఎన్ని రకాల భిన్నాభి ప్రా యాలు ఉన్నప్పటికీ, ప్రశ్నించడం మాత్రం గొప్ప చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. ఉత్తర తెలంగాణ లో సమస్యలు ఉన్నాయనేది వాస్తవమే అయినప్పటికీ, ఈ సమస్యల పరిష్కారానికి సామాజిక, రాజకీయ పోరాటాలు చేయాలన్నారు. ఉత్తర తెలంగాణలోని వరంగల్లు రెండో రాజధానిగా ప్రకటించాలని పుస్తక రచయిత, కవి ఏకు తిరుపతి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీసి కమీషన్ మాజీ చైర్మన్ పై బీఎస్ రాములు, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సామాజిక ఉద్యమ కారులు బొజ్జ భిక్షమయ్య, తెలంగాణ యూనివర్సిటీ తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ గుండెడప్పు కనకయ్య, రచయిత గిన్నారపు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళలు మన భారతీయ సంస్కృతిలోని భాగాలు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నవ్య నాటక 65వ వార్షికోత్సవం సందర్భంగా ఆది వారం సుల్తాన్ బజార్‌లో నీశ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో నాయికాభినయం పేరిట వర్క్‌షాప్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రఖ్యాత విద్యావేత్త, పండితులు డా. నండూరి విద్యారణ్య స్వామి మాట్లాడుతూ.. తెలుగువారికి సొంతమైన కూచి పూడి నృత్యం, అభినయ విద్యలోని మెలుకువలు సాం ప్రదాయ శాస్త్ర పద్ధతులను యువ కళాకారులకు అందించే ఉద్దేశ్యంతో కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీ యమని అన్నారు. శాస్త్రీయ సంగీత నృత్యరీతులు, జాన పదులు అన్నీ మన భారతీయ సంస్కృతిలోని భాగాలని చెప్పారు. కార్యశాల నిర్వాహకులు కళాకృష్ణను ముఖ్య అతిథి తన చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం కళాకృష్ణ మాట్లాడుతూ.. క్షేత్రయ్య రచించిన



మువ్వగోపాల పదం అభినయం, మెళకువల గురించి విపులంగా వివరించారు. ప్రముఖ గాయని ఇందిరా గోవర్ధనం గాత్ర సహకారాన్ని అందించారు. కార్యశాల సమన్వయకర్త నృత్యగురువు నిష్ఠల సుధామాల, స్నేహచంద్రిక, పాల్గొన్నారు. మాధవీ మాల, వాణీర మణ, లక్ష్మీ మానస, మధుమతి కులకర్ణి, తులసి, ఆర్.చంద్రశేఖర్, ఔత్సాహిక నృత్యకళాకారులు, పాల్గొన్నారు

కనులపండువ చేసిన "నాట్యతోరణం-2023"

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒకవైపు కూచిపూడి.. మరోవైపు భరత నాట్యం.. ఇవే కాదు, ఇంకా కథక్, మోహిని యట్టం, ఒడిస్సీలతో పాటు తెలంగాణలోని పురాతన నృత్య శైలి అయిన పేరిణి నృత్యం.. ఇవన్నీ ఒక్క చోటే కొలువు దీరాయి. నగరం లోని ప్రముఖ కళావేదిక అయిన తారామతి బారాదరిలో గల కేలిక ఇండోర్ ఆడిటోరియం లో శనివారం సాయంత్రం అమృత కల్చరల్ ట్రస్టు వారి మూడో వార్షికోత్సవం



సందర్భంగా నిర్వహించిన నాట్యతోరణం– 2023 కళాప్రి యుల మది దోచుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథి, తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ ఆన్‌లైన్ సందేశం పంపారు. "అమృత కల్చరల్ ట్రస్టుకు ఆల్ ది బెస్ట్. నా పని నిరంతరం మారుతుంటుంది. అందువల్ల నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేటి సాంస్కృతిక ఉత్సవాన్ని నేను వ్యక్తిగతంగా వచ్చి ఆస్వాదించలేకపో తున్నాను. స్వీయ వ్యక్తీకరణ ఉత్తమ రూపాల్లో నత్యం ఒకటి. భారతీయ శాస్త్రీయ నత్యాలు మన దేశ గొప్ప సాంస్కతిక, సాంప్రదాయ వారసత్వాన్ని ప్రదర్శిస్తాయి. నేటి కాలంలో వీటికి మన ప్రోత్సాహం అవసరం. కళాకారులకు తోడ్పాటు నందించి, ప్రామాణిక నృత్య పాఠశాలల నుంచి విస్తృతమైన శాస్త్రీయ నృత్య రూపాలను తెలంగాణకు తీసుకువచ్చిన అమృత కల్చరల్ ట్రస్టును అభినందిస్తున్నాను" అని తెలిపారు. బీఆర్ఎస్ ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ "ఈ రోజు అవార్డులు గెలుచు కున్న వారితో పాటు నత్యాలు ప్రదర్శించిన కళాకారులం దరికీ నా హృదయపూర్వక అభినం దనలు. అవార్డు గ్రహీత లందరికీ అభినందన లు తెలుపుతూ వారి భవిష్యత్ ప్రయ త్నాలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. నేను చూసిన అత్యుత్తమ జుగల్బందీలలో ఇది ఒకటి. ఇంతకు ముందు కూడా అమృత కల్చరల్ ట్రస్టు కార్యక్ర మాల్లో పాల్గొని మన సామాజిక నిర్మాణంలో సంప్రదాయాలను పరిరక్షించడాని కి వారు చూపుతున్న అంకిత భావానికి మంత్రముగ్ధుడి నయ్యాను. ఈ వారసత్వాన్ని మిగతా తెలుగు రాష్ట్రాలు, భారతదేశంలోని ఇతర ప్రాంతాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను" అని చెప్పారు. నిర్వహణ కమిటీ చీఫ్ రాజేష్ పగడాల మాట్లాడుతూ "అమృత కల్చరల్ ట్రస్ట్ అనేది లాభాపేక్షలేని సంస్థ. ఇది కళలను పెంపొందించడం, ప్రోత్సహించడంలో ముం దు ంటుంది. తనను, చుట్టుపక్కల ప్రజల ను మెరుగుపరచ డానికి నిరంతరం ప్రయత్ని స్తుంది. ఒక నిర్దిష్ట నైపుణ్యాన్ని సాధించడానికి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, పురా ణాల మూలాలను అర్థం చేసుకోవడానికి ఒక నృత్య కళాకారుడికి జీవితకాల అంకిత భావం అవసరమన్నది మా బలమైన నమ్మకం. నత్యా న్ని వృత్తిగా ఎంచుకునే ప్రతిభావంతులైన కళాకారులకు స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తాం" అన్నారు. యాక్టివ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పర్సన్ భార్గవి పగడాల మాట్లాడుతూ "పాత, కనుమరుగవుతున్న శాస్త్రీయ నృత్య సంప్రదా యాలను బలోపేతం చేయడం.. సాంకేతికత, సామాజిక మాధ్యమాలను ఉపయోగించి అవగాహనను ప్రోత్సహించడం మా లక్ష్యం. ప్రత్యేక అవ గాహనా కార్యక్రమాలను నిర్వహిం చడం ద్వారా యువ ప్రతిభావంతులను ప్రేరేపి స్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల శాస్త్రీ య నృత్యరీతులను ఒకే వేదికపైకి తీసు కువ స్తాం. మా ప్రేక్షకులు, అభిరుచి గల ఔత్సాహి కులు ముందుకు రావడానికి, భారతీ య శాస్త్రీయ నృత్యకళలకు దోహదం చేయడా నికి చేస్తున్న మా ఈ ప్రయత్నాలు.. కళాకారుల అవగాహనను పెంచుతాయని మేం విశ్వసిస్తు న్నాం" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ సుమతి బడుగుల, యూని వర్సిటీ ఆఫ్ హైదరా బాద్ సరోజినీ నాయుడు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్స్ నత్య విభాగాధిపతి డాక్టర్ అనురాధ జొన్నలగడ్డ, హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నత్య విభాగాధిపతి కళారత్న డాక్టర్ వనజ ఉదయ్, పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన్నన్న సత్యం కుమార్తె, అభినయవాణి నత్యనికేతన్ వ్యవస్థాప కురాలు చావలి బాలా త్రిపురసుం దరి, ప్రముఖ నాట్య గురువు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని లాస్యకల్ప ఫౌండేషన్ ఫర్ ఆర్ట్స్ వ్యవస్థాపక డైరెక్టర్ డి.ఎస్.వి.శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ అభ్యర్థుల ప్రకటన



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ లోని రోడ్ నెంబర్ 10 లో గల తమ కార్యాలయంలో ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు నౌ హిరా షేక్ రానున్న ఎన్నికలకు గాను వారి యాభై మంది అభ్యర్థులను ఆదివారంప్రకటించి వారికి బీఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తమ పార్టీ అవినీతికి దూరంగా ఉంటుంది అని, తమ అభ్యర్థుల ఎంపిక అవినీతి లేకుండా, మచ్చలేని వారికి మాత్రమే పూర్తి పారదర్శకత్వంగా జరిగింది అని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థుల,రైతుల, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ రానున్న ఎన్నికలకు గాను 119 స్థానాలలో పూర్తిస్థాయిలో బరిలోకి దిగుతున్నామని, తెలంగాణ రాష్ట్రాన్ని టాక్స్ లెస్ రాష్ట్రంగా తీర్చిదిద్ది, విద్యావైద్యాన్ని, ఇండ్లల్లో వాడే కరెంటుని పూర్తిగా ఉచితంగా ప్రకటిస్తామని తెలిపారు.

ఆధునిక భారతదేశన్ని చిత్రపటం రూపంలో వివరించిన నేరం బేరం

- **పుస్తకావిష్కరణలో వక్తలు**



నవతెలంగాణ - ముషీరాబాద్

ఆధునిక భారతదేశాన్ని ఒక చిత్రపటం రూపంలో ప్రజలకు వివరించింది నేరం బేరం నవల అని పుస్తకావిష్కరణలో వక్తలు తెలిపారు. ప్రముఖ కవి సతీష్ చందర్ రచించిన రాజకీయ వంగ్య నవల నేరం భేరం నవలను బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్ అధ్యక్షతన పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా డెక్కన్ ల్యాండ్ ఎడిటర్ వేద కుమార్, నవల రచయిత కాలమిస్ట్ కుప్పిలి పద్మ , పరిశోధకులు గ్రంథాలయ ఉద్యమకారులు సన్నిధానం నరసింహ శర్మ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ లీడర్షిప్ డైరెక్టర్ కిషన్ చందర్,ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం అధ్యాపకులు శ్రవంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద కుమార్, కుప్పిలి పద్మ మాట్లాడుతూ దేశంలో ప్రాంతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఆధునిక భారతదేశ నీ ఒక చిత్రపటం రూపంలో ఉంచింది పుస్తకం ఈ నేరం భేరం నవల అన్నారు. రాజకీయంగా ప్రపంచీకరణ ఏం చేస్తుందో ముందుగానే పసిగట్టిన వాళ్లలో సతీష్ చందర్ అగ్రగన్యుడు ప్రజలు రాజకీయంగా ఆర్థికంగా ప్రజాస్వామ్యం పేరుతో రాజకీయంగా జరిగే ప్రతి అంశాలను ఈ నవలలో ప్రజలకు అర్థమయ్యే విధంగా సమగ్రంగా వివరించారని తెలిపారు. ప్రజలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాలుగా నష్టపోతున్నారని ఈ నవల తెలిపిందన్నారు.రాజకీయ నాటకాలను ఆడేవాళ్ల ఆడించేవాళ్లు మన కండ్ల ముందే నిర్భయంగా ఉంటున్నప్పటికీ మనం ఏం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మనుషులు తిరస్కరించలేని విధంగా రాజకీయం మచ్చిక చేసుకుంటుందని ప్రజాస్వామ్యం బజారు సామ్యంగా మారిందని అన్నారు.

ప్రతిభకు గుర్తింపు పురస్కారాలు



నవతెలంగాణ-కల్చరల్

ప్రతి వ్యక్తిలోనూ అంతర్గతం గా ఏదో ఒక ప్రతిభ ఉంటుందనీ తన లోని శక్తిని సాధన తో వెలుగు లోకి తీసుకు రావాలని బి. సీ.కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకుళ భరణం కృష్ణమోహన్ రావు అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన మందిరం లో సత్య సంగీత ఇంటర్నేషనల్ నిర్వహణలో వివిధ రంగ ప్రముఖులకు ప్రతిభా అవార్డ్స్ ప్రధాన సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణ మోహన రావు పాల్గొని ప్రముఖ గాయని గీతాంజలితో పాటు రామ్ కీ, న్యాయవాది కనకదుర్గ, క్రాంతి కష తదితరులను సత్కరించి మాట్లాడారు. పిల్లల్లో వారి ఆసక్తినితల్లిదండ్రులు గమనించి ఎంకరేజ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని మాట్లాడుతూ సంస్థ స్థాపకుడు ఓంకార్ రాజును అభినందించారు. డాక్టర్ కృష్ణమోహన్ రావును ఆత్మీయ సత్కారం చేశారు. సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తొలుత గీతాంజలి,మాలతి, సుష్మిత, ప్రశాంత్, మోహన కృష్ణ తదితరులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి ఓంకార్ రాజు సభ నిర్వహణ చేశారు.

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో క్రిమి ప్రపంచం



నవతెలంగాణ - ధూల్ పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్ లో కిరీటంలో క్రిమి కీటక ప్రపంచాన్ని స్థాపించారు. చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎం.డోబ్రియాల్, తెలంగాణ రాష్ట్రం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (వైల్డ్ లైఫ్) శ్రీ తో పాటు చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ లోకేష్ జయస్వాల్ లు జూలో సీతాకోకచిలుక పార్క్ ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన క్రిమి ప్రపంచాన్ని, పునరుద్ధరించబడిన వైల్డ్‌లైఫ్ హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూ విద్య, అవగాహన విస్తరణలో భాగంగా నెహ్రూ జూలాజికల్ పార్క్ కిరీటంలో కీటక ప్రపంచాన్ని స్థాపించడం తో కొత్త ఈకను చేర్చారన్నారు. ఈ క్రిమి ప్రపంచం 1200 కి పైగా కీటకాలు, వాటి సాహిత్యాన్ని కలిగి ఉందన్నారు. పునరుద్ధరించబడిన వైల్డ్‌లైఫ్ హాస్పిటల్, రెస్క్యూ సెంటర్‌ను ప్రారంభించడంతో ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలకు అవసరమైన కొత్త పరికరాలు అమర్చరన్నారు. రక్త పరీక్షలు, ఈసీజీ ఈటీ కోసం అధునాతన మోడల్ యంత్రాలు ఉన్నాయన్నారు. దీంతో జంతు పక్షాదులకు, క్రిమి కీటకాలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జూ పార్క్స్ డైరెక్టర్ వి ఎస్ ఎన్ వి ప్రసాద్, క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్ హిరేమత్, డిప్యూటీ క్యూరేటర్ ఎ. నాగమణి, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఏ.హకీం, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంబులింగం, అసిస్టెంట్ క్యూనేటర్లు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఉత్తదే

- **బీసీలను మోసం చేసిన కాంగ్రెస్**
- **ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ 70 ఏండ్ల నుంచి బీసీలను మోసం చేస్తూ, వారి ఓట్లు దండుకుంటుందని, మరోసారి మోసం చేస్తూ కాలం గడుపుతున్నదని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీలకు 2 స్థానాల చొప్పున సీట్లు కేటాయిస్తామన్న మాటను కాంగ్రెస్ అధినాయకత్వం తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన రెండు విడతల్లో బీసీలకు కేవలం 20 సీట్లు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఓడిపోయే స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించందన్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఉత్తదే అయిందన్నారు. కాంగ్రెస్ మహిళా బిల్లుకు పార్లమెంట్ లోపల మద్దతు ఇచ్చి, బయట వచ్చి మహిళా బిల్లుల్లో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కేటాయింపుపై మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలంతా అగ్రవర్ణ నాయకత్వంలో పని చేస్తున్న పార్టీలకు రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థులకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఓటు వజ్రాయుధం

- **18 ఏండ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**
- **ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం**
- **మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజలకు ఓటు వజ్రాయుధమని, ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని, ఈ నెల 31వ తేదీ వరకు 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శాసనసభ ఎన్నికలు మరో నెల రోజుల్లో జరగనున్నందున, ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. ఓటు హక్కు నమోదుపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఓటరుగా 18 ఏండ్లు నిండిన ప్రతి వ్యక్తీ ఓటు నమోదుకు అర్హులేనని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఈ నెల 31వ తేదీలోగా నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు ప్రారంభమైతే నూతన ఓటు దరఖాస్తుకు అవకాశం ఉండదని, వచ్చే నెల మొదటి వారంలో అభ్యర్థుల నామినేషన్లు మొదలవుతుండటంతో ఈ నెల 31వ తేదీ వరకు నూతన ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకునేందుకు చివరి తేదీగా ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్టు తెలిపారు. విద్య, ఉద్యోగ రీత్యా పుట్టిన ఊరుకు దూరంగా ఉంటున్న వ్యక్తులు ఆన్‌లైన్ విధానంలో నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చని, .కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ www.nvsp.in.voters.eci.gov.in...,www.ceotelangana.nic.in అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. ఉచిత డయల్ నంబర్ 1950కు ఫోన్ చేసినా సమాచారం అందజేస్తారని, ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా, పేరులో ఏమైనా తప్పులు ఉన్నా ఈ లోపే సరిచేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు చాలా ప్రాధాన్యత ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు కావాలని కోరారు.

విఖ్యాత కూచిపూడి నాట్య గురువు వేంపటి చిన్న సత్యం జయంతి



నవతెలంగాణ-కల్చరల్

రవీంద్ర భారతి ప్రధాన వేదికగా భారత్ ఆర్ట్స్ అకాడెమీ ఏ బీసీ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన్న సత్యంజయంతి వేడుకల సందర్భంగా కేవీ రమణారావు అధ్యక్షతన నిర్వహించిన సిరి సిరి మువ్వలు కార్యక్రమానికి భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు కేవీ రమణారావు అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ కార్పొరేషన్ కొలేటి దామోదర్ గుప్త మాట్లాడారు. కూచిపూడి నత్యాన్ని మనదేశంలోనే కాక విశ్వవ్యాప్తం చేసిన చిన సత్యం మాస్టారు సేవలను కొనియాడుతూ ఇప్పటి గురువులు కూడా కూచిపూడి కళకై చేస్తున్న సేవలను ప్రశంసించారు. గురు శిష్య పరంపర ఇలాగే కొనసాగాలని సూచించారు.పసుమర్తి శేషుబాబు,ప్రముఖ నటి మలక్ పేట శైలజ,చింతా శివాది, వేణు శ్రవణ్,నటి నిర్మల,నారాయణ తదితరులు పాల్గొన్నారు. అవార్డులు అందుకున్న నాట్య గురువులలో శ్రీనివాసరావు ,అంజగౌడ్ , హర్షిత, రుక్మిణీ పద్మావతి , అఖిల, మౌనిక అశ్విని సింధూరిదేవి ,డాక్టర్ చిదానంద కుమారి సిఎస్ నేహప్రసాద్ ,లక్ష్మి తులసి,వెంకటభానుప్రియ , దివ్య తదితరులున్నారు. భారత్ ఆర్ట్స్ అకాడెమీ అధ్యక్షురాలు లలితా రావు , రచయిత మారుతి వరుణ్, మాగంటి వసుధ,విష్ణు తేజలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

